


# విజయభాను




విశాఖపట్నం, శుక్రవారం 05-10-2018 VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION సంపుటి : 42 సంచిక : 22 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## భారత్ కుబేరుడు ముకేశ్ అంబానీ

**11వ సారీ అగ్రస్థానమే .. ఫోర్బ్స్ జాబితా విడుదల**



దిల్లీ: భారత్‌లో అత్యంత సంపన్నుడిగా రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ మళ్లీ అగ్రస్థానంలో నిలిచారు. 2018 సంవత్సరానికి గానూ ఫోర్బ్స్ మ్యాగజైన్ విడుదల చేసిన భారత సంపన్నుల జాబితాలో వరుసగా 11వ ఏడాది ముకేశ్ ప్రథమ స్థానంలో ఉన్నారు. ఫోర్బ్స్ జాబితా ప్రకారం ఈయన సంపద రూ. 3.49లక్షల కోట్లు. ఈ ఒక్క ఏడాదే ముకేశ్ సంపద రూ. 68వేల కోట్లు పెరిగింది.

ఈ జాబితాలో విప్రో ఛైర్మన్ అజిమ్ ప్రేమ్‌జీ రెండో స్థానంలో ఉన్నారు. ఈయన సంపద విలువ రూ. 1.55లక్షల కోట్లు. ఇక రూ. 1.35లక్షల కోట్లతో ఏర్సెలార్ మిత్తల్ ఛైర్మన్ లక్ష్మీ మిత్తల్ మూడో స్థానంలో నిలిచారు.

మొత్తం 100 మంది సంపన్నులతో ఫోర్బ్స్ జాబితాను విడుదల చేసింది. ఈ ఏడాది వీరి మొత్తం సంపద 492 బిలియన్ డాలర్లు. తరువాయి 2లో..



### టెక్నాలజీ అనుసంధానంతో

# వ్యవ'సాయం'

- ఈజ్ ఆఫ్ డూయింగ్‌లో మనమే టాప్
- సమాజంలో రైతులు, డాక్టర్లు దేవుళ్లు..
- పర్యావరణమే అన్ని సమస్యలకు కారణం
- రైతులతో ముఖాముఖిలో సీఎం చంద్రబాబు

విజయవాడ: రాష్ట్రంలోని ప్రకృతి రైతులను స్ఫూర్తిగా తీసుకునే తాను ఐక్యరాజ్య సమితిలో ప్రసంగించానని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులకు ఇందిరాగాంధీ స్టేడియంలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిక్షణా శిబిరానికి సిఎం చంద్రబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు మాట్లాడుతూ వ్యాపారాన్ని సులభతరంగా చేసేందుకు టెక్నాలజీని అనుసంధానం చేసే ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అంశంలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే నంబర్ వన్‌గా నిలిచామని, భవిష్యత్తులో ప్రపంచంలోనే తరువాయి 2లో..

## 'శత'క్కొట్టిన పృథ్వీ షా

వార్త 8వ పేజీలో..



## బాబు మానసిక స్థితి బాగోలేదు

**రాష్ట్రానికి చంద్రబాబు సైంధవుడు**

**బీజేపీ నేత కన్నా లక్ష్మీనారాయణ**



గుంటూరు: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు మానసిక స్థితి బాగోలేదని ఏపీ బీజేపీ అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ విమర్శించారు. గురువారం ఇక్కడ ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రానికి ద్రోహం చేసిన కాంగ్రెస్‌తోనే బాబు జతకట్టారని, తెలంగాణలో కాంగ్రెస్‌తో పొత్తుపై బాబు ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. విభజన సమయంలోనే కాంగ్రెస్ తో.. చంద్రబాబు లోపాయికారి ఒప్పందం చేసుకున్నట్టుందని కన్నా తరువాయి 2లో..

## పెట్రోల్, డీజిల్‌పై రూ.2.50 తగ్గింపు

**కేంద్ర మంత్రి అరుణ్ జైట్లీ**



దిల్లీ: భారీగా పెరుగుతున్న పెట్రోల్, డీజిల్ ధరలతో సతమవుతున్న ప్రజలకు కాస్త ఉపశమనం లభించింది. ఇందులో భాగంగా పెట్రోల్, డీజిల్‌లపై ఎక్సైజ్ సుంకాన్ని రూ.2.50 తగ్గిస్తున్నట్లు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి అరుణ్‌జైట్లీ గురువారం ప్రకటించారు. రోజూ భారీగా పెరుగుతున్న చమురు ధరల నియంత్రణకు చర్యలు తీసుకునేందుకు సంబంధిత మంత్రులతో గురువారం సమావేశం జరిగింది.

సమావేశం అనంతరం జైట్లీ మాట్లాడుతూ... పెరుగుతున్న పెట్రోల్, డీజిల్ ధరల కారణంగా ప్రజల మీద అత్యధిక భారం పడకూడదని ఈ నిర్ణయం తీసుకున్నాం. పెట్రోల్, డీజిల్‌పై తరువాయి 2లో..

## నన్ను ఎందుకు సస్పెండ్ చేశారు?

**తెరాసవి సంపాదన పథకాలు**

**టీ-సీఎం మాట నిలబెట్టుకోలేదు**

**కేసీఆర్‌పై విజయశాంతి ఫైర్**

అలంపూర్: తెరాస సర్కారుపై కాంగ్రెస్ పార్టీ క్యాంపెయినర్ విజయశాంతి తీవ్ర స్థాయిలో విరుచుకు పడ్డారు. గురువారం అలంపూర్ నుంచి ఆ పార్టీ ఎన్నికల ప్రచార శంఖారావం సందర్భంగా నిర్వహించిన రోడ్‌షోలో ఆమె మాట్లాడారు. రాష్ట్రంలో తెరాస తరువాయి 2లో..



## బీజేపీ కంటే బ్రిటీషర్ల పాలనే మేలు

**జై జవాన్- జై కిసాన్ బదులు జై జపాన్- జై కార్పొరేట్**

**ఏపీ పీసీసీ అధ్యక్షుడు ఎన్ రఘువీరారెడ్డి**

కడప: బీజేపీ నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం పాలన కంటే స్వాతంత్ర్యానికి ముందు ఉన్న బ్రిటీష్ ప్రభుత్వ పరిపాలనే ఉత్తమం అనిపిస్తోందని ఏపీ పీసీసీ అధ్యక్షుడు ఎన్ రఘువీరారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. రఘువీరారెడ్డి వైఎస్సార్ కడప జిల్లా ప్రొద్దుటూరులో మీడియాతో మాట్లాడుతూ నరేంద్ర మోదీ పాలనపై తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం (యూపీఏ) అధికారంలోకి వచ్చిన వెంటనే దేశవ్యాప్తంగా రైతులకు అక్షరాలా రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేసి తరువాయి 2లో..



# నేను మీ బిడ్డను.. ఆశీర్వదించండి

**జూట్ ఫ్యాక్టరీ అభివృద్ధికి కృషిచేస్తా .. వెల్లువెత్తుతున్న విజ్ఞప్తులు, సమస్యలు తీరుస్తా**



## నెల్లిమర్ల ప్రజాసంకల్ప యాత్రలో జగన్

నెల్లిమర్ల: నేను.. మీ బిడ్డను నన్ను ఈ ఎన్నికల్లో మీ ఓటు హక్కుతో ఆశీర్వదించండి అని వైఎస్ఆర్ సీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం నెల్లిమర్లలో ప్రజా సంకల్ప యాత్రలో భాగంగా నియోజకవర్గంలోని మొయిద జంక్షన్ చేరువలో శిబిరం ప్రారంభమై మొయిద క్రాస్ మీదుగా మూల స్టేషన్ వరకు కొనసాగింది. తాను పర్యటిస్తున్న ప్రతీ ప్రాంతంలో ప్రజలతో మమేకమై వారి సమస్యలు సావధానంగా వింటూ నేను అధికారంలోకి రాగానే మీ సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి తమ సంఘీభావాన్ని ప్రకటించారు.

జగనన్న పాదయాత్రలో నెల్లిమర్ల జూట్ కార్మికులు అధినాయకుని కలిసి తమకు ఇస్తామన్న ఇళ్లను ఇప్పటి వరకు కేటాయించలేదని, తమకు న్యాయం చేయాలని వారు వేడుకున్నారు.

జగన్ పాదయాత్రలో తన వీరాభిమాని అయిన వికలాంగుడు వెంకట రమణను పరామర్శించారు. దీనిపట్ల వెంకటరమణ అంతులేని సంతోషాన్ని వ్యక్తం చేశాడు. దమర్సింగికి చెందిన శ్రీను, రూప దంపతుల కుమారుడిని ఆశీర్వదించమని పిల్లవాడి తల్లిదండ్రులు కోరగా ఆ చిన్నారిని ఎత్తుకుని ముద్దుతో ఆశీర్వదించారు.

జగన్ పాదయాత్రలో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు కలిసి తమ గోడు వెళ్ళబోసుకున్నారు. ఎన్నో ఏళ్ల నుంచి తమకు ఉద్యోగ భద్రత లేదని, సరైన వేతనాలు కూడా చెల్లించడం లేదని వాపోయారు.

ఆ తర్వాత జగన్ పాదయాత్ర మొయిద క్రాస్ మీదుగా మూల స్టేషన్‌కు చేరుకుంది. అక్కడి శిబిరం వద్ద తన పాదయాత్ర ముగించారు.

## రాష్ట్రాభివృద్ధిపై జగన్‌కు అవగాహన లేదు

**జగన్ సీఎం కాలేరు .. అతను పాదయాత్రలకే పరిమితం**

**ఏపీ మంత్రి పరిటాల సునీత**

గుంటూరు: వైకాపా అధ్యక్షుడు జగన్ పాదయాత్రలకే పరిమితమని.. ఆయన ఎప్పటికీ సీఎం కాలేరని ఏపీ మంత్రి పరిటాల సునీత అన్నారు. రాష్ట్రాభివృద్ధిపై అవగాహన లేని జగన్ తెదేపాపైనా ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. గుంటూరులోని తెదేపా కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడారు. భాజపా అధ్యక్షుడు కన్నా తరువాయి 2లో..





## రైతులపై దాడికి నిరసనగా ధర్నా

నర్సీపట్నం : నరేంద్రమోదీ ప్రభుత్వం రైతులపై చేసిన దాడికి నిరసన తెలియజేస్తూ నర్సీపట్నంలో సిపిఐ, సిపిఎం అనుసంభ రైతు సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేశారు. ముందుగా శ్రీకన్య కూడలి నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఏపి రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గోలకొండ నూకినాయుడు, మేకా సత్యనారాయణలు మాట్లాడుతూ ఈ నెల 2న దేశంలో కేంద్ర ప్రభుత్వం రైతాంగ వ్యతిరేక విధానాలను నిరసనగా రైతులంతా కలిస శాంతియుతంగా తమ సాధారణ సమస్యలు పరిష్కారం కోసం ఢిల్లి కేంద్రానికి తెలియజేయడానికి వెళ్తున్న రైతులపై పోలీసులతో లాఠీ చార్జీలు, రసాయన పదార్థాలు కలిగిన వాటర్ పైపులతో దాడి, తుపాకులతో గాలిలో కాల్పులు చేసి కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మోదీ నిరకుంసపాలన ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో సాపిరెడ్డి నారాయణమూర్తి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మాకిరెడ్డి రామునాయుడు, జి.గురుబాబు, సిపిఎం జిల్లా నాయకులు డి.సత్తిబాబు, సిపిఐ గొలుగొండ మండల కార్యదర్శి నల్లబెల్లి శ్రీరామ్మూర్తి, కామిరెడ్డి లక్ష్మి, ఎ.రాజు, మత్రిబాబులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికే నగరదర్శిని



అనకాపల్లి : అనకాపల్లి పట్టణంలో ఉన్న సమస్యల పరిష్కారానికి నగరదర్శిని కార్యక్రమాన్ని ప్రజలు వినియోగించుకోవాలని జోనల్ కమీషనర్ రాము తెలిపారు. స్థానికి 19 వ వార్డులో మీ సేవ కేంద్ర వద్ద నిర్వహించిన నగరదర్శిని కార్యక్రమం గురువారం జరిగింది. ఈసందర్భంగా రాము మాట్లాడుతూ ఎటువంటి సమస్యలు ఉన్నా ధరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం ప్రవేశ పెట్టిన కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. జ్వరాల బారీన పడకుండా, పరిశుభ్రత పాటించాలని కోరారు. అలాగే అర్బన్ తెలుగుదేశంపార్టీ ఉపాధ్యక్షుడు మళ్ల సురేంద్ర మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నగరదర్శిని ద్వారా ప్రజల సమస్యలు పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, గణేష్, సరిసా అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన లోక్‌సత్తా నాయకులు



అనకాపల్లి ...... కాంగ్రెస్‌పార్టీలో గురువారం లోక్‌సత్తా పార్టీకి చెందిన పెతకంశెట్టి రామచంద్రరావు చేరారు. కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన ప్రత్యేక హెూదా హమీకి ఆకర్షితులమై పార్టీలో చేరినట్లు ఈసందర్భంగా రామచంద్రరావు తెలిపారు. ముందుగా జిల్లా సేవాదళ్ ప్రదాన కార్యదర్శి కోరిబిల్లి పరి, రామచంద్రరావుకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్‌పార్టీ బలోపేతానికి పనిచేయాలని సూచించారు. దీనితో పాటు, కాండ్రేగుల వెంకటవరహ బాలసుబ్రమణ్యం, ఆడారి ప్రేమ్ కుమార్, హరికిషోర్, బుద్ద కిషోర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రశాంతి నికేతన్ స్కూలులో మూర్తికి ఘన నివాళులు



అనకాపల్లి ... అమెరికా రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విశాఖ మాజీ ఎంపీ ఎంవివిఎస్ మూర్తికి స్దానిక ప్రశాంతినికేతన్ ఎంవివిఎస్ మూర్తి ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో కరస్పాండెంట్ డివి శ్రీనివాసరావు, డి. చంద్రశేఖర్, ఎం.వి.ఎస్ మూర్తి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా కరస్పాండెంట్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆయన లేని లోటు విశాఖ జిల్లా ప్రజలకే కాకుండా, తమ కుటుంబ సభ్యులకు తీరని లోటన్నారు. మా తండ్రిగారైన స్వర్గీయ దొడ్డి అప్పారావు, ఎం.వి.ఎస్.మూర్తి మంచి మిత్రులు అయినందు వలన ఆయన పేరిట స్కూల్ స్ధాపించడం జరిగిందన్నారు. తమ విద్యాసంస్థల అభివృద్దికి ఆయన చేసిన కృషి మరువరానిదని అన్నారు. అలాగే ఎం.వి.ఎస్ మూర్తి సంతాపంగా తమ విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్దులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆక్టినోస్ ఫార్మపరిశ్రమలో ప్రమాదం- ఒకరికితీవ్రగాయాలు



పరవాడ : మండలంలోని జవహర్ లాల్ నెహ్రుఫార్మసిటిలోవున్న అక్టినోస్ ఫార్మపరిశ్రమలో హెచ్ సి ఎల్ యాసిడ్ తో రియాక్టర్ తోచార్జిచేస్తుండగాయాసిడ్ మెహంమీదవెడమ చేతికికాలడంతో తీవ్ర గాయాలైణ సంఘటన గురువారము చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలుప్రకారము శ్రీకాకుళము జిల్లా కాకరపల్లికిచెందిన వై.చంద్రమోళి ఈయన అక్టినోస్ ఫార్మ కంపెనీలో ఐదు సంవత్సరాలు నుంచి సినియర్ ఎగ్జిక్యూటివ్ గానిధులు నిర్వహిస్తున్నాడు.

దీంతో రోజులాగే ఈరోజుకూడా విధులుకుహజరై ప్రొడెక్షిన్ బ్లాక్ లో వున్నరియాక్టర్ కు హెచ్ సి ఎల్ యాసిడ్ తో చార్జి చేస్తుండగా వెడమ చేతికి,మెహంమీద తుళ్ళడంతో చంద్రమోళికి తీవ్రగాయాల్యాయి. వెంటనే యాజమాన్యం హుటహుటిన చంద్ర మోళిని నగరంలోనివున్న అసుపత్రికితరిలించారు.

ప్రమాదంపైసమగ్ర విచారణ జరపాలి- గనిశెట్టి గనిశెట్టిసత్యనారా యణవిలేఖర్లుతో మాట్లడుతూఅక్టినోస్ ఫార్మప్రైవేట్ లిమిటిడ్ పరిశ్రమలోజరిగినప్రమాదంపైసమగ్ర విచారణ చేయాలనిఫార్మ సిటి స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ గౌరవఅద్యక్షులు గనిశెట్టిసత్య నారాయణ డిమాండ్ చెసారు.

## మహిళా రిజర్వేషన్‌పై కాంగ్రెస్ ప్రచారం



విజయనగరం: రాజవ్‌గాంధి ప్రధానిగా ఉన్న కాలంలో 73.74 వ రాజ్యాంగ సవరణ ద్వారా చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించారని వాటిని అమలు చేయాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం నాయకులు సుంకరి సతీష్ కోరారు. గురువారం స్థానిక పురపాలక సంఘపరిధిలో ఉన్న మంగల వీధి, పూల్‌బాగ్, తదితర ప్రాంతాల్లో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చట్టసభల్లో మహిళలకు 33.5 శాతం రిజర్వేషన్‌పై ప్రచారం నిర్వహించారు. ముందుగా అక్కడ ఉన్న ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో పార్టీ ఎస్సీ సెల్ చైర్మన్ బొంగ భానుమూర్తి, పిసిసి ప్రతినిధి ఎస్.శ్రీనివాసరావు, సూరి అప్పారావు, గండ్రేటి సత్యనారాయణ, కోట్ల మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాభివృద్ధికి ప్రత్యేక కృషి

### జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ శోభాస్వాతిరాణి






విజయనగరం : క్రీడాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అన్నివిధాలా కృషి చేస్తుందని జిల్లా పరిషత్‌చైర్‌పర్సన్ శోభాస్వాతిరాణి అన్నారు. గురువారం రాజీవ్‌స్టేడియంలో 64వ స్కూల్‌గేమ్స్ (ఏపీ సీఎం కప్-2018)ను జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ శోభాస్వాతిరాణి, మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వాతిరాణి మాట్లాడుతూ జిల్లాలో క్రీడాభివృద్ధి జరగాలన్నారు. ఎంతోమంది జిల్లా క్రీడాకారులు ఉన్న వనరులతోనే జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదిగారని గుర్తు చేశారు. రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనేక నిధులను ఖర్చుచేస్తున్నారన్నారు.

క్రీడాకారులందరూ క్రీడాస్ఫూర్తిని అలవర్చుకోవాలని సూచించారు. జిల్లాలో క్రీడలకు సంబంధించి జిల్లాపరిషత్ తరపున పూర్తిస్థాయిలో సహాయసహకారాలను అందజేస్తామని హామీ ఇచ్చారు. మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో క్రీడా వికాసానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పెద్దపీట వేశారన్నారు. పోటీల్లో గెలుపుఓటములు సహజమని, ఓడినవారు లోటుపాట్లును సరిదిద్దుకుని తదుపరి పోటీలకు సిద్ధంకావాలని, నిరుత్సాహం పడవద్దని సూచించారు. పాఠశాల దశలోనే విద్యార్థులకు క్రీడలుపట్ల అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు సూచించారు. క్రీడాకారులకు కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు అనేక ప్రత్యేక సదుపాయాలను, రాయితీలను కల్పిస్తున్న విషయాన్ని ప్రతీఒక్కరూ గుర్తించాలన్నారు. అలాగే అందరికీ ఇళ్ల పథకంలో భాగంగా పట్టణంలో నిర్మిస్తున్న ఇండ్ల సముదాయానికి కోడిరామ్మూర్తినగర్‌గా నామకరణం చేస్తున్నామని ప్రకటించారు. జిల్లా విద్యాధికారి నాగమణి మాట్లాడుతూ పాఠశాలల్లో క్రీడాభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. పాఠశాల దశలోనే విద్యార్థులకు వివిధ క్రీడల్లో శిక్షణ ఇస్తున్న పిఇటిల కృషి అభినందనీయమన్నారు. క్రీడాకారులందరూ ఒత్తిడిని జయించి లక్ష్యాన్ని సాధించాలనే పట్టుదలతో నిరంతరం కృషి చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో 30వ వార్డు కౌన్సిలర్ మైలపల్లి పైడిరాజు, జిల్లా తెలుగుదేశం పార్టీమైనార్టీసెల్ అధ్యక్షులు ఎస్.కె.ఎం.భాషా, స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ సభ్యుడు కె.వి.ప్రభావతి, ఎల్.వి.రమణ, గోపాల్, శ్రీనివాసరావు, లక్ష్మణరావు, వెంకటనాయుడు, మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## భారత్ కుబేరుడు ముకేశ్ అంబానీ

ఈ 100 మంది కుబేరుల్లో 11 మంది సంపద ఈ ఏడాది 1 బిలియన్ డాలర్లకు పైగా పెరిగిందని ఫోర్బ్స్ ఇండియా తెలిపింది. ఇక ఈ ఏడాది కేవలం నలుగురు మహిళలు మాత్రమే ఫోర్బ్స్ జాబితాలో చోటుదక్కించుకున్నారు. వీరిలో బయోకాన్ ఛైర్‌పర్సన్ కిరణ్ మజుందార్ షా ఒకరు. ఈమె సంపద విలువ రూ. 26వేల కోట్లు. ఈ జాబితాలో కిరణ్ 39వ స్థానంలో ఉన్నారు.

***ఫోర్బ్స్ టాప్ 10 భారత సంపన్నులు వీరే..***

1. ముకేశ్ అంబానీ (రిలయన్స్ ఇండస్ట్రీస్) 2. అజిమ్ ప్రేమ్‌జీ (విప్రో)
3. లక్ష్మీ మిత్తల్ (ఏర్సెలార్ మిత్తల్) 4. హిందుజా బ్రదర్స్ (అశోక్ లేల్యాండ్)
5. పల్లోంజీ మిస్త్రీ (షాపూర్‌జీ పల్లోంజీ గ్రూప్) 6. శివ్ నాడార్ (హెచ్‌సీఎల్ టెక్నాలజీస్)
7. గోద్రేజ్ కుటుంబం (గోద్రేజ్ గ్రూప్) 8. దిలీప్ సంఘ్వీ (సన్‌ఫార్మా ఇండస్ట్రీస్)
9. కుమార్ బిర్లా (ఆదిత్య బిర్లా గ్రూప్) 10. గౌతమ్ అదానీ (అదానీ పోర్ట్స్)

## టెక్నాలజీ అనుసంధానంతో వ్యవ'సాయం'

ఐదు అగ్రదేశాలతో ఈజ్ ఆఫ్ డూయింగ్‌లో సమానస్థితికి వెళ్లే పరిస్థితికి వస్తున్నామన్నారు. అందుకే ఇప్పుడు టెక్నాలజీ సాయంతో సంతృప్తిగా జీవించే ఈజ్ ఆఫ్ లివింగ్‌కి వెళుతున్నామన్నారు. టెక్నాలజీ వల్లే... అంతా సాధ్యం ఆర్టీజీఎస్ టెక్నాలజీ వల్ల ప్రభుత్వం అమలు చేసే ఏ పథకమైనా ఎక్కడా ఒక్క పైసా అవినీతి, అక్రమాలకు తావు లేకుండా సవ్యంగా ప్రజలకు అందేలా చేస్తున్నామని, పథకాల అమలు విషయమై తానే స్వయంగా ఫోన్ చేసి అడిగినప్పుడు ఎక్కడైనా సమస్య ఉంటే చెబితే వెంటనే రియల్ టైమ్‌లో కరెక్ట్ చేయడం జరుగుతోందని, ఇదే ఈజ్ ఆఫ్ లివింగ్ అని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పుకొచ్చారు.

రైతులు, డాక్టర్లు... దేవుళ్లు

ఏపిలో టెక్నాలజీని అందుబాటులోకి తెచ్చింది తానేనని, ఫలితంగా నేడు అమెరికాలో సైతం తెలుగువాళ్లు ఆ దేశస్తుల కన్నా ఎక్కువ సంపాదించే పరిస్థితిలోకి వచ్చారని చంద్రబాబు చెప్పారు. సమాజానికి ఆరోగ్య మిచ్చే డాక్టర్లు, రైతు దేవుళ్లని... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఆనంద రాష్ట్రంగా, ఆరోగ్య రాష్ట్రంగా తీర్చిదిద్దగలిగే శక్తి మీకే ఉందన్నారు చంద్రబాబు. రైతులు పండించే పంటల్లో నాణ్యత ఉంటే ప్రపంచంలో ఏ దేశానికైనా మార్కెట్ చేసే బాధ్యతను తానే తీసుకుంటానని ఈ సందర్భంగా వారికి హామీ ఇచ్చారు. ఆ ప్రామిస్... మీరే నెరవేర్చాలి ప్రస్తుతం పర్యావరణమే అన్ని సమస్యలకు కారణం అని... పర్యావరణాన్ని నేడు మనం కాపాడితే భవిష్యత్తులో అదే మనల్ని కాపాడుతుందని అన్నారు. ప్రకృతి వ్యవసాయంలో ఆంధ్రప్రదేశ్ ప్రపంచానికే ఆదర్శంగా ఉంటుందని తాను ఐక్యరాజ్యసమితిలో హామీ ఇచ్చానో అది మీ వల్లనే సాధ్యం అన్నారు. ప్రభుత్వ సహకారంతో ప్రకృతి వ్యవసాయాన్ని అత్యుత్తమ ప్రమాణాలతో చేసినట్లయితే తాను చేసిన ప్రామిస్ నెరవేరుతుందన్నారు.

**తెలుగువారి కోసమే హైదరాబాద్‌ను అభివృద్ధి చేశా**
**రేణిగుంటలో ముఖ్యమంత్రి చంద్రబాబు**

చిత్తూరు జిల్లా తిరుపతిలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటించారు. రేణిగుంటలో ఏర్పాటుచేసిన డిక్సన్ ఎలక్ట్రానిక్స్ సంస్థను సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మూడేళ్ల క్రితం తిరుపతి ప్రాంతం ఎలా ఉండేదో అందరికీ తెలుసు. తిరుపతి విమానాశ్రయం అభివృద్ధికి ఎంతో కృషి చేశాను. విమానయాన మంత్రిత్వశాఖ ఏపీకి దక్కినా.. కేంద్రం నుంచి సహకారం అందలేదు. న్యూయార్క్‌లో కంపెనీల చుట్టూ తిరిగి హైదరాబాద్‌ను అభివృద్ధి చేశాను. బిల్‌గేట్స్‌తో మాట్లాడి మైక్రోసాఫ్ట్‌ను హైదరాబాద్‌కు తీసుకొచ్చా. తెలుగు జాతి కోసమే హైదరాబాద్‌ను అభివృద్ధి చేశాను. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌కు అన్ని పరిశ్రమలు తీసుకురావడం కోసం కృషి చేస్తున్నాం. స్థానికులకు డిక్సన్ పరిశ్రమ ఒక వరం. హార్డ్‌వేర్ పరిశ్రమకు తిరుపతి ప్రధాన కేంద్రంగా మారుతుంది. ఇప్పటికే తిరుపతిలో పరిశ్రమల వల్ల 20వేల ఉద్యోగాలు వచ్చాయి. వివిధ పెద్ద పరిశ్రమలతో రూ.16లక్షల కోట్ల విలువైన ఒప్పందాలు కుదుర్చుకున్నాం. ఇంకా ఎక్కువ కంపెనీలు తీసుకువచ్చి యువతకు ఉద్యోగాలు కల్పించాలనేది నా లక్ష్యం. యువశక్తిని పూర్తిగా వినియోగంలోకి తీసుకువస్తాం. హీరో మోటార్స్ కంపెనీ.. దక్షిణ భారత్‌లో ఏపీలో మాత్రమే పెట్టుబడులు పెట్టింది. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌కు అన్ని పరిశ్రమలు తీసుకురావడం కోసం కృషి చేస్తున్నాం. ఎలక్ట్రానిక్, మ్యానుఫ్యాక్చరింగ్ రంగంలో 50 శాతం పరిశ్రమలను ఏపీకి తీసుకువస్తాం అని చంద్రబాబు తెలిపారు. కార్యక్రమంలో ఏపీ మంత్రులు నారా లోకేశ్, అచ్చెన్నాయుడు, అమర్‌నాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్, డీజిల్‌పై రూ.2.50 తగ్గింపు

రూ.2.50 ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించేలా ఈ సమావేశంలో తీర్మానించాం. ఈ సుంకంలో కేంద్రం రూ.1.5, ఆయిల్ కంపెనీలు రూ.1 తగ్గించనున్నాయి. ప్రస్తుతం మన ఆర్థిక వ్యవస్థ గాడిలోనే ఉంది. ప్రజలు తమ సంపాదనను కేవలం వీటిమీదే కాకుండా ఇతర నిత్యావసరాలపైనా వెచ్చించాలన్నదే మా ఉద్దేశం. ద్రవ్యోల్బణం ప్రస్తుతం 4 శాతంలోపే ఉంది. దాన్ని తగ్గించే పనిలో ఉన్నాం. అంతర్జాతీయ స్థాయిలో ముడిచమురు పెరుగుతుండటమే ఇందుకు కారణం. గతంలో కూడా ఇలా ధరలు పెరిగినప్పుడు రూ. 2 ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించాం. దేశంలోని చమురు, మార్కెట్ కంపెనీలన్నీ ఈ తగ్గించిన సుంకాన్ని భరించే స్థాయిలోనే ఉన్నాయి. రాష్ట్రాలు కూడా రూ.2.50 వరకూ తగ్గిస్తే, ప్రజలకు మొత్తం రూ.5వరకూ ప్రయోజనం చేకూరుతుంది. ప్రతి రాష్ట్రం దీన్ని అమలు చేయాల్సిందిగా లేఖలు రాస్తాం. పెట్రోల్, డీజిల్‌పై తాజా తగ్గింపుతో కేంద్ర ప్రభుత్వ ఖజానాపై రూ.10వేల కోట్ల పైనే అదనపు భారం పడుతుంది. అని తెలిపారు. ప్రతిపక్షాల ఆరోపణలపై స్పందిస్తూ... పెట్రోల్ ధరలు పెరిగిన ప్రతిసారీ వాటిని కట్టడి చేసేందుకు చర్యలు తీసుకుంటూనే ఉన్నాం. గతంలోనూ ఇలాంటి పరిస్థితి తలెత్తినప్పుడు రూ.2 ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించాం. ఇప్పుడూ అదే పనిచేశాం. ప్రజల జేబుల్లో డబ్బంతా పెట్రోల్, డీజిల్‌లకే ఖర్చు చేస్తున్నారంటూ ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. ధరలను కట్టుదిట్టం చేయడానికి ప్రయత్నిస్తూనే ఉన్నాం. మా చర్యలను తప్పు బట్టే అర్హత కాంగ్రెస్‌కు లేదు అంటూ మండిపడ్డారు.

## బాబు మానసిక స్థితి బాగోలేదు

అనుమానం వ్యక్తం చేశారు. రాష్ట్రానికి చంద్రబాబు సైంధవుడని ఆయన అభివర్ణించారు. రాయలసీమలో అభివృద్ధి జరగలేదని ఛాలెంజ్ చేసి చెబుతున్నానని, రాయలసీమలో అభివృద్ధిపై చర్చకు తాను సిద్ధమని కన్నా సవాల్ చేశారు.

## రాష్ట్రాభివృద్ధిపై జగన్‌కు అవగాహన లేదు

లక్ష్మీనారాయణ జగన్‌కు వంతపాడుతున్నారని.. వైకాపా, భాజపా కుమ్మక్కై తెదేపా ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నాయని మండిపడ్డారు. రాష్ట్రాభివృద్ధిపై ఎక్కడైనా చర్చకు సిద్ధమని సునీత వ్యాఖ్యానించారు. రాయలసీమకు అన్యాయం జరిగిందని కన్నా, జగన్ దుష్ప్రచారం చేస్తున్నారని.. ఏ ప్రభుత్వం చేయని రీతిలో తమ ప్రభుత్వం రాయలసీమను అభివృద్ధి చేసిందని చెప్పారు. కాంగ్రెస్ పదేళ్ల పాలనలో డ్వాక్రా మహిళలకు రూ.2,300 కోట్ల వడ్డీ రాయితీ ఇస్తే తాము నాలుగేళ్లలోనే రూ.2,500 కోట్లు చెల్లించామన్నారు. రూ.50వేల కోట్లకు పైగా బ్యాంకు లింకేజీ రుణాలు చెల్లించామని మంత్రి తెలిపారు.

## నన్ను ఎందుకు సస్పెండ్ చేశారు?

సర్కారు అమలు చేస్తున్నవి సంక్షేమ పథకాలు కావని, అవి తెరాస సంపాదన పథకాలని ఎద్దేవా చేశారు. కేసీఆర్ కుటుంబం కోసమే తెలంగాణ వచ్చినట్లైందని విమర్శించారు. ఇప్పటికైనా సమాజం మేలుకోవాలని విజ్ఞప్తి చేశారు. తాను కేసీఆర్‌తో కలిసి ఉద్యమాలు చేశానని ఈ సందర్భంగా విజయశాంతి గుర్తు చేశారు. తెలంగాణ వస్తే అందరికీ మంచి జరుగుతుందని, ఎన్నో వాగ్దానాలు ఇచ్చిన కేసీఆర్‌ను నమ్మి ప్రజలు అధికారం కట్టబెట్టారని చెప్పారు. ఇచ్చిన హామీలు అమలు చేస్తారనే ఈ నాలుగేళ్లు తానేమీ మాట్లాడలేదన్నారు. బడుగు బలహీన వర్గాలకు మంచి చేస్తానని చెప్పి ఆ మాట నిలబెట్టుకోలేకపోయారని విమర్శించారు. తొమ్మిదో చెల్లెలుగా భావించి నన్ను కడుపులో పెట్టి చూసుకుంటానన్న కేసీఆర్.. పార్టీ నుంచి మీ రాములమ్మను ఎందుకు సస్పెండ్ చేశావన్నా?.. అని విజయశాంతి ప్రశ్నించారు.

## బీజేపీ కంటే బ్రిటీషర్ల పాలనే మేలు

అన్నదాతల ఆత్మహత్యలను అరికడతామన్నారు. బీజేపీ ప్రభుత్వం రైతులను నమ్మించి గొంతు కోసిందని విమర్శించారు. అంతర్జాతీయ అహింసా దినోత్సవం రోజున సైతం కేంద్ర ప్రభుత్వం హింసను ప్రోత్సహించిందని మండిపడ్డారు. గత ప్రభుత్వాలు ఇచ్చిన జై జవాన్- జై కిసాన్ అనే నినాదాలను వదిలేసి జై జపాన్- జై కార్పొరేట్ అనే స్థాయికి దిగజారిందంటూ ఆరోపించారు. ఏపీలో టీడీపీతో పొత్తు గురించి కాంగ్రెస్ అధిష్టానం ఆలోచించలేదన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే విజయమని ధీమా వ్యక్తం చేశారు. పార్లమెంట్‌లో, ఇటు ఏపీలోనూ కాంగ్రెస్ అధికారంలోకి రావడం తథ్యమన్నారు.

ప్రజల నడ్డి విరుస్తున్న జీఎస్టీని సరళీకృతం చేసి పెట్రోల్, డీజిల్ ఇంధన ధరలనును జీఎస్టీ పరిధిలోకి తెస్తామని రఘువీరారెడ్డి పేర్కొన్నారు. జీఎస్టీ అంటే గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్స్ కాదని.. దాన్ని గబ్బర్ సింగ్ టాక్స్‌గా దేశం మొత్తం పరిగణిస్తోందంటూ బీజేపీ ప్రభుత్వంపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఇటీవల సుప్రీంకోర్టు కోర్టు ఇచ్చిన ఫ్రీ సెక్స్ తీర్పుపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం స్పందించకపోవడం అరాచకం అన్నారు. పరస్పర అంగీకారంతో వివాహేతరుల మధ్య శారీరక సంబంధాలను నేరంగా పరిగణించకపోవడం భారత సంప్రదాయానికి విరుద్ధమని రఘువీరారెడ్డి వివరించారు.

# స్వచ్‌భారత్‌లో భాగస్వాములు కావాలి

## వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు



ఆంధ్ర విశ్వవిద్యాలయం: విద్యార్థులు స్వచ్‌భారత్‌లో భాగస్వాములు కావాలని ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు అన్నారు. గురువారం ఉదయం ఏయూ అర్ధశాస్త్ర విభాగం వద్ద నిర్వహించిన స్వచ్ భారత్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. విద్యార్థుల భాగస్వామ్యంలో వర్సిటీని పరిశుభ్రంగా తీర్చి దిద్దాలన్నారు.

కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు ఆచార్య ఎం.ప్రసాద రావు, అర్ధశాస్త్ర విభాగాధిపతి ఆచార్య డి.పుల్లారావు, ఎన్‌ఎస్‌ఎస్ సమన్వయకర్త ఆచార్య ఆర్.డి సంపత్ కుమార్, డాక్టర్ ఎస్.హరనాథ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా అర్ధశాస్త్ర విభాగం పరిసరాలను శుభ్రం చేశారు.

# మూర్తి దుర్మరణం ఉత్తరాంధ్రకే తీరనిలోటు

## మానవతా వాది, విద్యావేత్త సంఘ సేవకుడు, మా రేడు మూర్తికి ఘన నివాళి



కంచరపాలెం: పట్టుదలతో శ్రమించి , క్రమశిక్షణతో అత్యున్నత స్థాయికి ఎదిగిన మహోన్నతవ్యక్తి మన ఎం వి వి ఎస్ మూర్తి ,పేద ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతోనే రాజకీయాలలోకి వచ్చిన వ్యక్తి , విశాఖ అభివృద్ధిని ఉన్నత స్థాయికి తీసుకువెళ్లిన వ్యక్తి , ప్రపంచ స్థాయి విద్యను అందించాలనే ఉద్దేశంతో గీతం విద్యా సంస్థను స్థాపించి పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించిన మహానుభావుడు విశాఖ ఎమ్మెల్సీ, ఆంధ్రప్రదేశ్ మాజీ పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ ఎం వి వి ఎస్ మూర్తి అని స్తుతిస్తూ మూర్తి మరణానికి రాష్ట్ర గొర్రెల మేకల ఫెడరేషన్ డైరెక్టర్ , 37వ వార్డు తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు గంకల అప్పారావు తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో మూర్తి చిత్రపటానికి ముందుగా పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఆయన విచారవదనంతో మాట్లాడుతూ అమెరికాలో కారు ప్రమాదంలో దుర్మరణం చెందిన ఎంవివిఎస్ మూర్తి టీడీపీకే పెద్ద దిక్కని అన్నారు.

ఆయన మరణం పార్టీకే కాక విశాఖ నగరానికి, ఉత్తరాంధ్రకు తీరని లోటని విచారం వ్యక్తం చేశారు. ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో జిమ్సర్ మరియు ఎం.వి .పి ట్రస్ట్ అధ్వర్యంలో లక్షలాది మంది పేదలకు ఉచిత వైద్యాన్ని అందించిన ఘనత ఆయనకే దక్కుతుందని, ఈ రోజు ఆయన మన మధ్య లేక పోవడం ఉత్తరాంధ్ర జిల్లా పెద్ద దిక్కును కోల్పోయిందని అని అన్నారు . ఈ కార్యక్రమంలో విశాఖ అర్బన్ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి ఆవల నారాయణ స్వామి ,తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పనులు వేగవంతంగా సత్వరం పూర్తి చేయండి

- ఇసుకకొండ రహదారి నిర్మాణం పనుల పరిశీలన
- యం.వి.పి ఏ.యస్.రాజ గ్రౌండ్స్ కల్వర్టు పనులు పరిశీలన



విశాఖపట్నం: ఇసుకకొండ రహదారి నిర్మాణం పనులను వేగవంతం చేసి సత్వరం పూర్తి చేయాలని జివియంసి కమిషనర్ హరినారాయణన్ ఆదేశించారు. గురువారం ఆయన ఇసుకకొండ రహదారి నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఖాళీ స్థలంలో మొక్కలను నాటాలని యస్.ఇ వేణుగోపాల్ కు సూచించారు. అనంతరం యం.వి.పి కాలనీ ఏస్ రాజా గ్రౌండ్ ప్రక్కనున్న కల్వర్టు, గెడ్డ పనులను పరిశీలించారు. ఫినిషింగ్ పనులను పూర్తి చేయాలని, గెడ్డపై ఖాళీ స్థలంలో మొక్కలు, రెస్ట్ బెంచీలు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. పర్యటనలో యస్.ఇ వేణుగోపాల్, ఇ.ఇ వెంకటి, గణేష్‌కుమార్, డి.ఇ రమేష్, పద్మజ, ఏ.ఇ కుమార్ రాజు, కాంట్రాక్టర్ అశోక్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

# 5న డయల్ యువర్ యూనివర్సిటీ

ఆంధ్రవిశ్వవిద్యాలయం: ఏయూలో ప్రతీ నెల మెదటి శుక్రవారం నిర్వహించే డయల్ యువర్ యూనివర్సిటీ కార్యక్రమం ఈ నెల 5వ తేదీన నిర్వహిస్తున్నట్లు డిప్యూటి రిజిస్ట్రార్(అడ్మిన్) ఎం.వి.వి.ఎస్ ప్రకాష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 నుంచి 11.30 గంటల వరకు 0891 2844455 నంబరుకు ఫోన్‌చేసి విద్యార్థులు నేరుగా తమ సందేహాలను వర్సిటీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లవచ్చును. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోఇగం చేసుకోవాలని అధికారులు కోరారు.

### శనివారం మండల సర్వసభ్య సమావేశం

అనంతగిరి మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం 6వ తేదీన మండల సర్వసభ్య సమావేశం అనంతగిరి మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు గుజ్జెల పైడితల్లి అధ్యక్షతన జరుగుతుందని, అన్ని శాఖల అధికారులు హాజరు కావాలని తెలిపారు.

# నేటి నుండి గడప గడపకూ వైస్సార్ కాంగ్రెస్ పార్టీ



మాధవధార: ఉత్తర నియోజకవర్గంలో నేటినుంచి 'రావాలి జగన్.. కావాలి అనే నినాదంతో గడప గడపకూ వైస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాన్నీ నిర్వహించి నవరత్నాలు కరపత్రాలు పంచి వాటి గురించి వివరించనున్నట్లు వైస్సార్ పార్టీ ఉత్తర నియోజకవర్గం సమన్వయ కర్త కె.కె.రాజు తెలియజేశారు. గురువారం సీతమ్మధార బాలయ్య శాస్త్రి లేఔట్‌లో గల పార్టీ కార్యక్రమంలో నియోజకవర్గంలో గల పార్టీ వార్డు అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. నేటినుంచి జరగబోయే గడప గడపకూ వైస్సార్ కాంగ్రెస్ కార్యక్రమం గురించి కార్యాచరణ రూపొందించి వార్డుల వారీగా ప్రణాళిక తయారు చేశారు. మొదటగా 14వ వార్డులో ప్రారంభించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కె.కె.రాజుతో పాటు పార్టీ వార్డు అధ్యక్షులు హాజరయ్యారు.

# మున్సిపల్ కార్మికుల రాస్తారోకో



భీమునిపట్నం: జీ ఓ నెంబర్ 279 రద్దు చేయాలని రాష్ట్ర స్థాయి మున్సిపల్ కార్మికుల సమ్మెలో భాగంగా తగరపువలస జంక్షన్ అంబేద్కర్ విగ్రహం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ మద్దతు ఇచ్చింది. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు ఆర్. ఎస్.ఎన్.మూర్తి మాట్లాడుతూ ప్రస్తుత కార్మికులను తప్పించి మిషనరీ విధానం అమలు చేయాలనే పద్దతి సరి అయినది కాదని అన్నారు. అంతేకాకుండా చెత్త తరలింపు కోసం ప్రజల దగ్గర పది రూపాయలు వసూలు చేయడం ప్రజలకు కార్మికుల కు ఇబ్బంది కలుగుతోందని ఈ జీఓ ను రద్దు చేయాలని కోరారు. జనసేన పార్టీ నాయకులు అలీవర్ రాయ్ మాట్లాడుతూ 12,200 రూపాయలు అగ్రి మెంట్ కుదిరించి ఇంత వరకు అమలు చేయలేదు ఈ ఈ జి ఓ .ని బట్టి ప్రతి కార్మికుడికు 16,330 రూపాయలు రావాలి కాని ప్రస్తుతం పదకొండు వేలు మాత్రమే ఇస్తున్నారు కాబట్టి వెంటనే ఈ జి.ఓ. అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు,జనసేన నాయకులు, మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# సర్వయిలెన్స్‌ను సమర్ధవంతంగా నిర్వహించండి

## రెండవజోన్ 11వ వార్డు, నాలుగవ జోన్ 35వ వార్డులో పర్యటన .. జ్వర బాధితుల కుటుంబాలకు పరామర్శ 200 గృహాలలో స్ప్రేయింగ్, ఫాగింగ్ .. పరిసరాల పారిశుద్ధ్యం - ఆరోగ్య విశాఖకు దోహదం జివిఎంసి కమిషనర్ హరినారాయణన్



విశాఖపట్నం: మలేరియా, బృందాలు సర్వయిలెన్స్‌ను సమర్ధవంతంగా నిర్వహించడం ద్వారా సీజనల్ ఫీవర్స్, డెంగూ, మలేరియాలను అరికట్టాలని జివియంసి కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. రెండవజోన్ 11వ వార్డులో సీతమ్మధార ఎన్.ఆర్.ఐ ఆసుపత్రి వీధిలో డెంగ్యూ బాధిత కుటుంబాన్ని గురువారం ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా బాధితుని తల్లితో జ్వర కారణాలను గురించి అడిగి తెలుసుకొన్నారు. లార్వా లభించిందా అనడిగితే లేదని ఉదయం 7 గంటలకు విద్యా సంస్థలకు వెళితే రాత్రి 7 గంటలకు ఇంటికి వస్తున్నందున అక్కడ సోకి ఉండవచ్చునని తెలిపారు. ఆ విద్యాసంస్థకు విషయం తెలియజెప్పి పరిశుభ్రత, సర్వయిలెన్స్ నిర్వహించాలని జోనల్ కమిషనర్ పి.నల్లనయ్యను ఆదేశించారు. తదుపరి స్థానికులు కాలువలు, పారిశుధ్య సమస్యలు వివరించగా త్వరలో పరిష్కరిస్తామని వెల్లడించారు. పై కాలువలలోని పూడికలు తీసి వేయించాలని ఏ.యం.ఓ.హెచ్ డా.లక్ష్మితులసి ని ఆదేశించారు. జ్వరం సోకిన ఇంటి చుట్టు ప్రక్కల 200 గృహాలలో స్ప్రేయింగ్, ఫాగింగ్ చేయిస్తున్నట్లు వివరించారు.

తదుపరి నాలుగవ జోన్ 35వ వార్డు కైలాసపురం రోడ్డు శాంతినగర్‌లో డెంగూ సోకిన కుటుంబాన్ని పరామర్శించారు. విధులు నిర్వర్తిస్తున్న కార్మికుల విధులకు ఆటంకం కల్గించరాదని పేర్కొన్నారు. టెర్రాస్‌లపై, వాటర్ ట్యాంకులపై మూతలు బిగించాలని సూచించారు. ఎవరికైనా జ్వర లక్షణాలు కన్పిస్తే వెంటనే రక్త పరీక్ష చేయించుకొని, అవసరమైన చికిత్స తీసుకోవాలని పేర్కొన్నారు.

***పారిశుధ్య కార్మికుల సమ్మె కారణంగా ప్రజలు సహకరించాలి***

గురువారం నుండి పారిశుధ్య కార్మికులు సమ్మె చేస్తున్నందున ప్రజలు చెత్తను ఎక్కడికక్కడ పారవేయకుండా డంపర్‌బిన్లు లో వేయాలని కోరారు.

చెత్తను ఇంటిలోనే ఉంచుకొని కార్మికులకు అందజేయాలని పేర్కొన్నారు. తాత్కాలిక ఏర్పాట్లు చేస్తున్నప్పటికి పెద్ద ఎత్తున కార్మికులు సమ్మెకు దిగడంతో పారిశుధ్యానికి అవరోధం కలుగుతున్నందున ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఇంటిని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యకర వాతావరణం ద్వారా వ్యాధులు సోకకుండా అప్రమత్తంగా ఉండాలని కోరారు.

పర్యటనలో జోనల్ కమిషనర్లు పి.నల్లనయ్య, రమణమూర్తి, ఏ.యం.ఓ.హెచ్‌లు డా.లక్ష్మితులసి, డా.మురళీమోహన్, వార్డు ప్రత్యేక అధికారి మెహర్‌బాబా, మలేరియా అధికారి రామచంద్ర, ఇ.ఇ వెంకటి, ఏసిఆర్ లక్ష్మి, డి.ఇ శ్రీనివాస్, ఏ.ఇ శ్రీధర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అధికార ప్రతినిధి పుట్టినరోజు వేడుకలు



భీమునిపట్నం: భీమిలి డివిజన్ టీడీపీ పార్టీ తెలుగు యువత అధికార ప్రతినిధి దంతులూరి సిద్దార్థ వర్మరాజు పుట్టినరోజు సందర్భంగా స్థానిక గంటా క్యాంపు కార్యాలయంలో పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. భీమిలి డివిజన్ టీడీపీ అధ్యక్షులు గంటానూకరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలలో ముందు గా సిద్దార్థ వర్మరాజు కు పూలమాల వేసి శాలువ కప్పి అభినందించారు. అనంతరం కేక్ కట్ చేయించారు. అనంతరం నూకరాజు మాట్లాడుతూ పార్టీ లో కష్టపడి పనిచేసే ప్రతీకార్యకర్తకు గుర్తింపు ఉంటుందని, అందులో వర్మరాజు ఒకరని అన్నారు.ఈ కార్యక్రమంలో మారోజు సంజీవ్ కుమార్, కాసరపు నాగరాజు, పెంటపల్లి యోగీశ్వర్రావు, కనకల అప్పలనాయుడు, గిడుతూరి శ్రీనివాసరావు,కంచెర్ల కామేష్, ఊళ్ళ దుర్గారావు,రాజు తదితరులు పాల్గొన్నారు.

# రెడ్డిపల్లి గ్రామ మత్స్యకారులకు అండగా జనసేన



భీమునిపట్నం: అనుమతులు లేని నాగహనుమాన్ అను సీఫుడ్స్ కంపినీ వ్యర్థాలను మరియు మురుగు నీటిని నేరుగా రెడ్డిపల్లి చెరువులోకి పంపిచడం వలన అక్కడ అనాదిగా చెరువులో చేపలను సాగుచేసుకుంటున్నా మత్స్యకారుల చేపలు చనిపోవడం జరుగుతోంది .

ఈ విషయమై స్థానిక మత్స్యకారుల సంఘం నాయుకుల తో జనసేన మరియు సి పి ఎం నాయుకులు ఆర్.ఎస్.ఎన్.మూర్తి ఆలీవర్ రాయి, మరియు జనసైనికులు ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు అడిగి తెలుసుకున్నారు.

స్థానిక ఎం.ఆర్.ఓ ఫిర్యాదు చేసారు. నష్టపరిహారం వచ్చేలా పోరాడుతామని జనసేన తరుపున హామీ ఇచ్చారు. నాగహనుమాన్ సీఫుడ్స్ కంపినీ యజమానులకు ఈ సమస్య పరిష్కారం అయేంత వరకూ ఫ్యాక్టరీ ని మూసివేయాలని మరియు వేస్ట్ ట్రీట్మెంట్ ప్లాంట్ వెంటనే ఏర్పాటు చేయాలని ఆలీవర్ అధికారులును కోరారు.

# ప్రతీ కుటుంబానికీ రూ.10వేల ఆదాయమే ప్రభుత్వ లక్ష్యం

## జేసి-2 సిరి



నర్సీపట్నం: ప్రతీ కుటుంబం రూ.10వేల ఆదాయం పొందటమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా జాయింట్ కలెక్టర్-2 డాక్టర్ సిరి అన్నారు. గురువారం గురందొరపాలెంలో జరిగిన గ్రామదర్శినిలో ఆమె ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువనేస్తం కార్యక్రమానికి అర్హులైన వారు ఉంటే దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రభుత్వం వారిపై రూ.14వేలు ఖర్చు చేస్తుందని, శిక్షణకు హాజరైన వారికి మాత్రమే రూ.1000 ఇస్తుందన్నారు. అనంతరం అర్హులైన వారికి బాలసంజీవని, బాలామృతం కార్యక్రమాన్ని ఆమె పంపిణీ చేశారు. అంగన్వాడీ కేంద్రాల్లో సక్రమంగా గుడ్లను పెడుతున్నారని అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వి.విశ్వేశ్వరరావు, ప్రత్యేకాధికారి బివి.రమణ, ఎంపిపి సుకల రమణమ్మ, సిడిపిఒ శ్రీకళ, పిఆర్, హౌసింగ్, ఆర్‌డబ్ల్యూఎస్ జెఇ అదికారులు పాల్గొన్నారు.

# సీఎం కప్ రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలకు కేవికే విద్యార్థులు

యలమంచిలి రూరల్: సీఎం కప్ రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలకు యలమంచిలి క్రీడా వికాస కేంద్రం క్రీడాకారులు ఎంపికైనట్లు కోచ్ రమేష్ తెలిపారు. గత నెల 27వ తేదీన గాజువాక రాజీవ్ క్రీడా మైదానంలో జరిగిన పోటీల్లో తమ కేంద్రానికి చెందిన 12 మంది విద్యార్థినీ విద్యార్థులు పతకాలు సాధించారన్నారు.

తమ కేంద్రానికి చెందిన జి.కిశోర్, హేమంత్‌హరీశ్వర్, పి.కిరణ్‌సాయి, టి.శ్వేత రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. జిల్లా తైక్వాండో పోటీల్లో అండర్-17 బాలురు విభాగంలో రెండు స్వర్ణ పతకాలు సాధించినట్లు తెలిపారు. అండర్-14 బాలురు విభాగంలో రెండు స్వర్ణ పతకాలు, ఒక రజతం, ఒక కాంస్యం, బాలికల విభాగంలో స్వర్ణం, రజతం, కాంస్య పతకాలను కైవసం చేసుకున్నట్లు చెప్పారు.

వీరిని ఎంపిడిఒ సందీప్, క్రీడా వికాస కేంద్రం కోచ్ రమేష్ అభినందించారు.

# జిల్లా స్థాయి సీఎం కప్ పోటీలకు 60 మంది విద్యార్థులు

రావికమతం: మండలంలోని వివిధ హైస్కూళ్లకు చెందిన 60 మంది విద్యార్థులు జిల్లా స్థాయి సీఎం కప్ పోటీలకు ఎంపికయ్యారు. చోడవరం హైస్కూల్‌లో ఈ నెల 1న జరిగిన పోటీల్లో అండర్-14 విభాగంలో బాల్‌బ్యాడ్మింటన్, వాలీబాల్‌లో విన్నర్స్‌గా, కబడ్డీ, టెన్నికాయిట్‌లో రన్నర్స్‌గా, అండర్-17 విభాగంలో బాల్ బ్యాడ్మింటన్ విన్నర్స్‌గా, టెన్నికాయిట్ రన్నర్స్‌గా ఈ మండల జట్లు నిలిచాయి.

వీరితో పాటు వివిధ ఈవెంట్లలో ప్రతిభ చూపి మొత్తం 60 మంది వరకు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు రావికమతం హైస్కూల్ పిఈటి ధనుంజై తెలిపారు.

ఈ సందర్భంగా విజేతలనుద్దేశించి విద్యార్థులు కేవలం విద్యనభ్యసించడంలోనే కాకుండా క్రీడలలో కూడా ప్రతిభ కనబరిచి దేశానికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ప్రధానోపాధ్యాయురాలు రామలక్ష్మి అభినందించారు.

# గ్రామదర్శినితో సమస్యల పరిష్కారం



నాతవరం: గ్రామదర్శిని ద్వారా గ్రామాల్లో సమస్యల పరిష్కారం అవుతాయని మండల ప్రత్యేకాధికారి అయిన డిపిఒ వి.కృష్ణకుమారి అన్నారు.

గురువారం పి.జగ్గంపేట గ్రామంలో గ్రామదర్శినిలో ఆమె పాల్గొని అంగన్వాడీ కేంద్రాలను, పాఠశాలను పరిశీలించారు. పాఠశాల విద్యార్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న సమస్యలను గ్రామదర్శి దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ యాదగిరిశ్వరరావు, ఎంఇఒ అమృతకుమార్, వివిధ శాఖల అధికారులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# విభాగాల పరిశీలన



ఆంధ్రవిశ్వవిద్యాలయం: ఏయూ ఆర్ట్స్ కళాశాల పరిధిలోని పలు విభాగాలను వర్సిటీ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు గురువారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆచార్యులు, సిబ్బంది, విద్యార్థుల హాజరు పట్టికలను పరిశీలించారు. విభాగాలు పూర్తిస్థాయిలో పనిచేయాలని సూచించారు. హాజరు విషయంలో ఖచ్చితంగా నియమావళిని పాటించాలన్నారు. విధులకు సక్రమంగా హాజరవుతా బాధ్యతలు పూర్తిస్థాయిలో నిర్వహించాలని సిబ్బందికి సూచించారు.

# విజయభాను

## సంపాదకీయం

### రైతుల్లో అసంతృప్తి

దేశ రాజధానిలో రైతులు మరోసారి తమ సామూహిక శక్తిని ప్రదర్శించారు. కిసాన్ క్రాంతి పాదయాత్ర పేర సెప్టెంబర్ 23 నుంచి రైతులు హరిద్వార్ నుంచి ఢిల్లీకి పదిరోజుల యాత్ర సాగించారు. గాంధీ జయంతి నాడు ఢిల్లీలో మహాత్ముడి సమాధి దగ్గర, మాజీ ప్రధాని రైతు నాయకుడు చరణ్‌సింగ్ సమాధి దగ్గర నివాళులు అర్పించాలని తలపెట్టారు. కానీ వారిని ఢిల్లీలో ప్రవేశించకుండా పోలీసులు, ఇతర బలగాలు అడ్డుకోవడంతో యూపీ, ఢిల్లీ సరిహద్దులో రైతులు నిరసన ప్రదర్శనకు దిగారు. దీంతో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. రైతుల ప్రతినిధి బృందంతో కేంద్రం చర్చలు జరిపి అర్ధరాత్రి వేళ కొన్ని డిమాండ్లను అంగీకరించడంతో ప్రశాంతత నెలకొన్నది. రైతులు మహా నాయకుల సమాధులకు నివాళులు అర్పించుకున్నారు. మాజీ ప్రధాని చరణ్‌సింగ్‌కు యూపీ మొదలుకొని హర్యానా వరకు రైతు నాయకుడిగా గుర్తింపు ఉన్నది. ఆ తర్వాత కాలంలో రాజకీయ నాయకుడు కానప్పటికీ రైతులను కదిలించిన నేతగా మహేంద్రసింగ్ టికాయత్‌కు పేరున్నది. 30 ఏండ్ల కిందట రైతులు మహేంద్ర సింగ్ తికాయత్ నాయకత్వంలో ఢిల్లీకి చేరుకొని నగరాన్ని స్తంభింపజేశారు. దీంతో నాటి రాజీవ్ గాంధీ ప్రభుత్వం రైతుల డిమాండ్లను అంగీకరించవలసి వచ్చింది. నాటి మహేంద్రసింగ్ తికాయత్ కుమారుడు, నరేశ్‌సింగ్ తికాయత్ నేతృత్వంలో ఈ రైతుయాత్ర సాగింది. ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్‌లో గల దివంగత రైతు నాయకుడైన మహేం ద్రసింగ్ టికాయత్ సమాధి నుంచి చరణ్‌సింగ్ సమాధి వరకు యాత్ర సాగించడం రైతుల సామూహిక శక్తిని ప్రదర్శించడానికే తప్ప, ఇప్పటికిప్పుడు తమ డిమాండ్లను సాధించడానికి చేపట్టినది కాదు. లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తుండటం, ఇంకా ముందే హిందీ ప్రాంతంలోని మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు ఉండటం వల్ల కిసాన్ క్రాంతి పాదయాత్ర కేంద్రానికి కలవరం కలిగించింది. యూపీలో రైతులు అనేక విధాల అసంతృప్తితో ఉన్నారు. చెరుకు రైతులకు బకాయిలు పదివేల కోట్ల రూపాయల మేర ఉన్నాయి. ఇంధన ధరలు పెరుగడం కూడా రైతులకు భారంగా మారింది. పదేండ్లు దాటిన ట్రాక్టర్లను (డీజిల్ వాహనాలను) తీసివేయాలని జాతీయ హరిత ట్రిబ్యునల్ ఆదేశించడం రైతులను ఆగ్రహానికి గురిచేసింది. రైతులకు ఉత్పత్తి వ్యయం కన్నా యాభై శాతం ఎక్కువగా మద్దతు ధర ఉండాలనేది స్వామినాథన్ నివేదిక చెబుతున్నది. ఈ నివేదికను అమ లుచేస్తామని గత ఎన్నికల్లో బీజేపీ హామీ ఇచ్చింది. రైతులకు ఇచ్చిన హామీలను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిలబెట్టు కోవడం లేదనే ఆగ్రహం పెల్లుబుకుతున్నది. కిసాన్ క్రాంతి పాదయాత్ర మూలంగా రైతులు ప్రభుత్వం ముందు పదకొండు డిమాండ్లు పెడితే అందులో ఏడింటిని అంగీకరించింది. కానీ రైతుల రుణాలను రద్దు చేయడం, స్వామినాథన్ నివేదిక సిఫారసులు అమలు చేయడమనే రెండు ప్రధాన డిమాండ్లను మాత్రం కేంద్రం అంగీకరించలేదు. గిట్టుబాటు ధర ఉండేలా చూడాలనే డిమాండ్‌పై కూడా ఎటువంటి హామీ లభించలేదు. అయితే మద్దతు ధరలు పెంచడానికి ప్రభుత్వం అంగీకరించిం దని, అదొక విజయమని రైతు నాయకులు కొందరు అంటున్నారు. రైతు నాయకులు తెగేవరకు లాగకుండా యాత్రను ప్రశాంతంగా ముగిం చే ధోరణిలో ఉన్నారు. ప్రభుత్వం కూడా లాంఛనంగా ఏవో కొన్ని డిమాండ్లను అంగీకరించి రైతులను శాంతపరిచింది. అయితే రైతుల్లో తీవ్రస్థాయిలో నెలకొని ఉన్న అసంతృప్తి మాత్రం తొలిగిపోలేదు. ఉత్తరాదిన జాట్‌లు బలమైన రైతు వర్గం. అయితే ఉత్తర్రపదేశ్ నుంచి హర్యానా వరకు ఈ జాట్ వర్గానికి బలమైన నాయకుడు లేడు. పశ్చిమ ఉత్తర్రపదేశ్ జాట్ రైతు వర్గానికి బలమైన కేంద్రం. ఒకప్పుడు చరణ్‌సింగ్ రాజకీయ ప్రాబల్యానికి పునాది ఈ ప్రాంతమే. కానీ చరణ్ సింగ్ కుమారుడు అజిత్‌సింగ్ అంతటి రాజకీయ ప్రాబల్యాన్ని పొందలేకపోయారు. ఈ నేపథ్యంలో డిమాండ్ల సాధన కన్నా రైతులందరిని ఏకతాటిపైకి తేవడం కోసం సాగుతున్న ప్రయత్నాల్లో భాగంగా ఈ యాత్రను తికాయత్ చేపట్టారు. నరేశ్‌సింగ్ తికాయత్‌కు కూడా తండ్రి అంతటి ప్రాబల్యం లేనప్పటికీ, రైతుల్లో నెలకొన్న అసంతృప్తి మూలంగా యాత్ర సఫలమైంది. కిసాన్ క్రాంతి పాదయాత్రలో యూపీ తూర్పు ప్రాంతం నుంచి పశ్చిమ ప్రాంతం వరకు రాష్ట్రం అన్ని ప్రాంతాల నుంచి భారీ ఎత్తున రైతులు పాల్గొన్నారు. సాధారణంగా ఇతర ప్రజల మాదిరిగానే రైతులు కూడా ఒక పార్టీపై అసంతృప్తి ఉంటే, మరో పార్టీని గెలిపిస్తారు. కానీ ఇప్పుడు బీజేపీపై తీవ్ర అసంతృప్తి ఉన్నప్పటికీ, యూపీలో రైతులు మరో రాజకీయ పార్టీని తమదిగా భావించలేకపోతున్నారు.



ప్రముఖ పేదల వైద్యులు, సామాజిక కార్యకర్త అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వర రావు జనసేన తీర్థం పుచ్చు కున్నాడు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ గురుదత్, రాజబాబు, ఆదినారాయణ, ముత్త గోపాలకృష్ణ, పి నానాజీ, కాకినాడ రూరల్, సిటీ జనసైనికులు, మిత్రులు పాల్గొన్నారు.

## మున్సిపల్ అతిథి గృహాన్ని
# తెదేపా కార్యాలయంగా మార్చడపై నిరసన



కాకినాడ/పిఠాపురం : దాత ఉన్నతమైన ఆశయంతో ప్రజా ప్రయోజనార్థం ఇచ్చిన మున్సిపల్ అతిథిగృహం...స్థలాన్ని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంగా మార్చడానికి తీసుకున్న కౌన్సిల్ నిర్ణయానికి వ్యతిరేకంగా పలు ప్రజా సంఘాలు మరియు ప్రతిపక్ష రాజాకీయ పార్టీలు తీవ్ర నిరశన తెలియజేసాయి. గురువారం పిఠాపురం పట్టణంలోగల స్థానిక మున్సిపల్ అతిథిగృహం నుండి మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించాయి.అనంతరం మున్సిపల్ కమీషనర్‌కు వినతి పత్రం అందజేసారు. ఈమేరకు గురువారం జరిగిన ర్యాలీ నిర్వహణ అనంతరం మున్సిపల్ కార్యాలయంవద్దకు చేరుకుని ప్రభుత్వానికి మరియు స్థానిక ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా నినాదాలు చేసారు. ఈసందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ పిఠాపురం నియోజక వర్గం ప్రస్తుత ఎమ్మెల్యే మున్సిపల్ స్థలాలను కాజేసేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టారని, ఎక్కడైనా ఖాళీగా ఉన్న స్థలాలలో పార్టీ కార్యాలయాలు పెట్టాలే తప్ప పట్టణం నడిబొడ్డున ప్రజల అవసరాలు తీరుస్తున్న మున్సిపల్ అతిథి గృహాన్ని అడ్డగోలు అనుమతుల పేరుతో కాజేయలని చూస్తే తీవ్ర ప్రతిఘటన తప్పదని వై.సీ.పీ నాయకులు బుర్రా అనుబాబు హెచ్చరించారు. ఎస్.ఎమ్.ఎస్ పిఠాపురం అధ్యక్షులు అల్లవరపు నగేష్, కొండేపూడి శంకర్రావు, కొమ్ము చినబాబు, వైఎస్సార్ సీపీ, జనసేన, కాంగ్రెస్,భారతీయ జనతాపార్టీ, సి.పి.ఐ, సి.పి.ఎమ్‌పార్టీల నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేరళకు మరో భారీ వర్ష సూచన!

తిరువనంతపురం: కేరళ మరోసారి భారీ వర్షాల బారిన పడే అవకాశం ఉందని భారత వాతావరణ విభాగం(ఐఎమ్‌డీ) హెచ్చరికలు జారీ చేసింది. కేరళ, తమిళనాడులోని కొన్ని ప్రాంతాల్లో ఈ వర్ష ప్రభావం ఉంటుందని వెల్లడించింది. ముఖ్యంగా అరేబియా సముద్రం, శ్రీలంక తీరానికి సమీపంలోని ప్రాంతాల ప్రజలకు ఈ ప్రమాదం ఎక్కువగా ఉన్నట్లు ఐఎమ్‌డీ హెచ్చరించిందని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ తెలిపారు. ఆదివారం నాడు వర్షాలు కురవనున్న నేపథ్యంలో మూడు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేశామని ఆయన అన్నారు. ముందస్తు జాగ్రత్తగా జాతీయ విపత్తు దళాన్ని అందుబాటులో ఉంచాలని కేరళ ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది.

అక్టోబరు 5 కల్లా మత్స్యకారులు తీరానికి వచ్చేయాలని సూచించారు. ఈ వర్షాలకు ఎటువంటి నష్టం వాటిల్లకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా అధికారయంత్రాంగాలను అప్రమత్తం చేశామని తెలిపారు. అలాగే మన్నార్ నుంచి నీలకురింజి ప్రాంతాలు, ముఖ్యంగా పర్వత ప్రాంతాలకు పర్యాటకులు రావొద్దని ఆయన సూచించారు. ఈ అల్పపీడనం భారీ తుపాన్‌గా మారే అవకాశం ఉందని, అనంతరం లక్షద్వీప్ వైపు ప్రయాణిస్తుందని తెలిపారు.

ఆగస్టులో కేరళను వరదలు ముంచెత్తాయి. దారుణమైన ప్రకృతి వైపరీత్యాన్నికి కేరళ ఎదుర్కొంది. ఈ భారీ వర్షాల కారణంగా 231 మంది మృత్యువాత పడ్డారు.

## కేటీఆర్‌తో పోటీ పడతా : హరీశ్ రావు

హైదరాబాద్ : కేటీఆర్‌తో తనకు ఎలాంటి విభేదాలు లేవని, ఇద్దరం అన్నాదమ్ముల్లా కలిసి పెరిగామని ఆపద్ధర్మ మంత్రి హరీశ్ రావు అన్నారు. గురవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన సిరిసిల్ల కార్యకర్తల సమావేశంలో కేటీఆర్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీశ్ మాట్లాడుతూ.. సిరిసిల్లలో రికార్డు స్థాయి మెజారిటీతో కేటీఆర్‌ను గెలిపించాలని కోరారు.

అభివృద్ధి విషయంలో మాత్రం కేటీఆర్, తాను పోటీ పడతామని వ్యాఖ్యానించారు. సిరిసిల్ల, సిద్దిపేట నియోజకవర్గాలు పోటీపడి ముందుకు సాగాలని హరీశ్ తెలిపారు. మెజారిటీ విషయంలో సిరిసిల్ల సిద్దిపేటను దాటాలని కార్యకర్తలకు సూచించారు.

**మా ఇద్దరి మధ్య విభేదాల్లేవు : కేటీఆర్**

హరీశ్ రావుకి తనకి మధ్య ఎలాంటి విభేదాలు లేవని, తాము కేవలం అభివృద్ధిలో మాత్రమే పోటీ పడుతున్నామని అపద్ధర్మ మంత్రి కేటీఆర్ తెలిపారు. తాము సొంత అన్నదమ్ముల్లా కలిసి పెరిగామన్నారు. ఉద్యమ కాలం నుంచి హరీశ్, తాను తెలంగాణ కోసం పనిచేశామని గుర్తుచేశారు. ఇద్దరం కలిసి ఇలా ఒకే క్యాబినెట్లో పనిచేసే అవకాశం లభించిందని... ఇదంతా తెలంగాణ ప్రజలు తమకు ఇచ్చిన ఒక సువర్ణవకాశంగా భావిస్తున్నామన్నారు. మోజారిటీ విషయంలో సిద్దిపేటను దాటలేమన్నారు. వచ్చే ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచేలా కృషి చేయాలని కార్యకర్తలకు సూచించారు.

## ప్రపంచ కుబేరుల్లో తగ్గిన ట్రంప్ స్థానం

న్యూయార్క్: ప్రపంచ కుబేరుల జాబితాలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్థానం ఈసారి కొంత కిందికి వచ్చేసింది. ఆయన నికర ఆస్తుల విలువ 310 కోట్ల డాలర్లు (సుమారు రూ.22,320 కోట్లు) వద్ద స్థిరంగా ఉండిపోయిందనీ, శ్వేతసౌధ పగ్గాలే ఆయన బ్రాండుకు హానికరంగా మారాయని ఫోర్బ్స్ మ్యాగజీన్ తేల్చింది. బుధవారం ఈ జాబితా విడుదలయింది. ప్రపంచంలో 400 మంది అపర కుబేరుల్లో గత ఏడాది ట్రంప్ 248వ స్థానంలో ఉండేవారు. ఈఏడాది అది 259కి పడిపోయింది.

2015లో ట్రంప్ ఆస్తులు 450 కోట్ల డాలర్లుగా ఉన్నట్లు ఫోర్బ్స్ అంచనా వేసింది.

## కవి సమయం

### 'నిస్వార్థ జీవనం'

ఎల్లలు లేకుండా పోతున్న మానవుల స్వార్థం
ఈ సృష్టిలో వున్న ప్రతీ వస్తువునూ
తానే పూర్తిగా అనుభవించాలన్న స్వార్థం
డబ్బు సంపాదన కోసం కష్టిస్తూ
సంపాదించిన డబ్బును అనుభవించక
ఆస్తులు, అంతస్తుల రూపంలో కూడబెట్టి
జీవితపు చరమాంకంలో దాయాదులకు అర్పణం
ధనార్జనలో మానవ సంబంధాలన్నీ దూరం
మమతానురాగాలకు, ఆప్యాయతానుభవాలకు లేదు స్థానం
స్వార్థ చింతన విషం కంటే ప్రమాదపూరితం
మానవులను అథ:పాతాళానికి క్రుంగదీయును
ఒక్క విషపు చుక్క కడివెడు పాలను విరుచునట్లు
ఒక్క స్వార్థపు ఆలోచన ప్రశాంతంగా వుండే మనస్సును
కల్లోల భరితం, అతలాకుతలం చేయును
నిస్వార్థ జీవనమే అందమైన జీవితానికి సోపానం

...కవితా రచయిత
సి.ప్రతాప్
సెల్ నెం: 90636 22665

## పంచాంగం

మాసం : భాద్రపద; తిథి: ఏకాదశి సా. 5.20
ఆశ్రేష రా. 6.08 వ.ఉ. 7.42ల 9.11 వ.తె. 5.23ల

శుక్రవారం 05-10-2018

**మేషం** : అవివాహితులకు అనుకూలం. శస్త్ర చికిత్స సమయంలో వైద్యులకు ఏకాగ్రత అవసరం. చేతి వృత్తులు, చిరు వ్యాపారులు, చిన్న తరహా పరిశ్రమల వారికి ఆశాజనకం. ఉద్యోగులు అపరిచిత వ్యక్తుల పట్ల వ్యవహరించండి. కుటుం బీకులతో ఉత్సాహంగా గడుపుతారు.

**వృషభం** : పిల్లల, ప్రియతముల విషయంలో అధికంగా ఖర్చు చేస్తారు. అనుకోని సంఘటనలు ఎదురవుతాయి. లీజు, ఏజెన్సీ, నూతన కాంట్రాక్టుల విషయంలో పునరాలోచన అవసరం. పెద్దల సానుభూతి లభిస్తుంది. కిరాణా, ఫ్యాన్సీ, గృహోపకరణ వ్యాపారులసు పురోభివృద్ధి.

**మిధునం** : విద్యా విషయాల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తారు. మీ మాటకు ఇంటా బయటా ఆదరణ లభిస్తుంది. నూతన వస్తు ప్రాప్తి. విదేశీ ప్రయత్నాలు ఫలిస్తాయి. పండ్ల, కూర, పానీయ వ్యాపారస్తులకు అనుకూలం. అనుకోకుండా నిరుద్యోగుల యత్నాలు ఒక కొలిక్కి రాగలవు.దూర ప్రయాణాలలో అపరిచిత వ్యక్తులపట్ల మెళకువ అవసరం.

**కర్కాటకం** : స్త్రీలు భేషజాలు పోకుండా పరిస్థితులకు అనుగుణంగా మెలగ వలసి ఉంటుంది. కార్య సాధనలో జయం పొందుతారు. నూతన వ్యాపారాలకు సంబంధించిన ఒక నిర్ణయానికి వస్తారు. భాగస్వామి విషయంలో ఆందోళన చెందుతారు. రావలసిన ధనం సకాలంలో మీ చేతికందును.

**సింహం** : దూర ప్రయాణాల లక్ష్యం నెరవేరుతుంది. ఒక వ్యవహారం నిమిత్తం న్యాయవాదులను సంప్రదిస్తారు. మీ అంతరంగిక విషయాలు గోప్యంగా ఉంచండి. ఖర్చులు అధికమైనా ప్రయోజనపరంగా ఉంటుంది. పత్రికా సంస్థలలోని వారికి ఊహించని సమస్యలెదురవుతాయి. దంపతుల మధ్య చిన్న చిన్న కలహాలు, చికాకులు తప్పవు.

**కన్య** : వ్యాపార రంగంలోని వారికి అభివృద్ధి కానవస్తుంది. ఆర్థిక లావాదేవీలకు అనుకూలం. ఆరోగ్య విషయంలో జాగ్రత్త పాటించండి. కుటంబ సభ్యుల ధోరణి మీకు ఎంతో చికాకు కలిగిస్తుంది. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది.

**తుల** : ఊహించని ఖర్చులు మీ అంచనాలు దాటిన మిత్రుల సహాయ సహకారముల వలన సమసిపోగలవు. ఉద్యోగస్థులకు పురోభివృద్ధి కాన వచ్చిన కొంత మంది మాట తీరు, కొన్ని వార్తలు మీకు ఆందోళన కలిగిస్తుంది. కొంత మంది మిమ్మల్ని ధన సహాయం అర్థిస్తారు.

**వృశ్చికం** : విందులు, వినోదాల్లో పాల్గొంటారు. నూతన పరిచయాలు పెంచుకుంటారు. సాంఘిక, సాంస్కృతిక కార్యక్రమాల పట్ల ఏకాగ్రతతో వ్యవ హరిస్తారు. నిరుద్యోగులకు అవకాశం లభించిన దాన్ని వినియోగించుకోలేరు.

**ధనుస్సు** : వృత్తి, వ్యాపారానికి సంబంధించి ఓ సమాచారం కలవర పరుస్తుంది. సృజనాత్మకంగా ఆలోచిస్తారు. మానసిక ఆందోళన తగ్గును. గౌరవ మార్యాదలకు లోటురాదు. చేయుపనులు కలిసివచ్చును. దూరంలో ఉన్న వ్యక్తులకు సంబంధించి కీలకమైన సమాచారం అందుకుంటారు.

**మకరం** : కోర్టు వ్యవహారాలు వాయిదా పడుట మంచిది. మీ కళత్రం మొండి వైఖరి మీకు చికాకు కలిగిస్తుంది. మీ సంతానం ఆరోగ్యం, విద్యా విషయాల గురించి ఆలోచిస్తారు. వాహన యోగం పొందుతారు. దైవ సేవా కార్యాక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**కుంభం** : ఏజెంట్లు, బ్రోకర్లు, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు శ్రమకు తగిన ఫలితం కానవస్తుంది. మీ అంతరంగిత సమస్యలకు పరిష్కార మార్గం కాన రాగలదు. మీ అలవాట్లు, బలహీనతలు అదుపులో ఉంచుకోవడం మంచిది. వృత్తు ల్లో వారికి గుర్తింపు లభిస్తుంది. ముక్కుసూటిగా పోయే మీ తీరు ఇబ్బందులకు దారితీస్తుంది.

**మీనం** : కొబ్బరి, పండ్ల, పానీయ వ్యాపారస్తులకు అనుకూలమైన కాలం. స్పెక్యులేషన్ కలసిరాగలదు. వృత్తులలోని వారికి, పౌరోహితులకు చికారు తప్పదు. పారిశ్రామిక రంగంలోని వారికి నూతన ఆలోచనలు స్ఫురిస్తాయి. ఇతరుల విషయాలలో జోక్యం చేసుకోకండి.



# విభీషణుడి ఔదార్యం

## సంకీర్తన

రామాయణంలో విభీషణుడి పాత్ర అంతగా ఉండకపోయినా... ఆయన పాత్రకున్న ఔదార్యం అంతా ఇంతా కాదు. రావణుడి వంటి దురా చారుడు జన్మించిన లంకలో విభీషణుడి లాంటి సాధువులు కూడా జన్మించారంటే చాలా ఆశ్చర్యంగా ఉంటుంది. గంజాయ వనంతో తులసి మొక్కలా చాలా పవిత్రమైన వ్యక్తి విభీషణుడు. రావణుడి సోదరుల్లో విభీషణుడు రెండోవాడు.

రావణుడు సీతను లంకకు తీసుకు వచ్చినప్పుడు, వదిన మండోదరికి పరిస్థితిని వివరించి భర్తకు నచ్చచెప్పమని వేడుకున్నాడు విభీషణుడు. ఆమె చెప్తే మాత్రం వింటాడా? కాదు పొమ్మన్నాడు. ఇలాగే పలు విషయాల్లో అన్నకు వ్యతిరేకంగా ధర్మమార్గాన్ని పట్టాడు. రావణుడితో యుద్ధం చేసేందుకు రాముడు లంకకు వచ్చిన సమయంలో విభీషణుడు రాముడిని కలుసుకున్నాడు. రాముడికి మంచి మిత్రుడిగా మారి యుద్ధంలో సాయం చేశాడు.

రాక్షస కుటుంబంలో ఇలాంటి వ్యక్తి జన్మించాడా అని రాముడు సాధారణ మానవుడిలానే ఆశ్చర్యపోయాడు. కాగా, రావణుడి యుద్ధం తర్వాత లంకకు నిన్నే రాజుని చేస్తానని అన్నాడు రాముడు. సాధారణంగా ఓ రాజ్యంపై యుద్ధానికి వచ్చి గెలుచుకున్నవారికే ఆ రాజ్యం సొంతమవుతుంది కదా! అయినప్పటికీ, పరుల సొత్తు వద్దని ఆ రాజ్యాన్ని రావణుని సోదరుడైన విభీషణుడికి అప్పగించాలని భావించాడు రాముడు.

అప్పుడు విభీషణుడు రామా నాకు ఈ రాజ్యాలు, సుఖాలు అనుభవించాలని లేదు. నీ సోదరుడు భరతునికి పాదుకలు ప్రసాదించిన రీతిలోనే నాకు కూడా ప్రసాదించమని వేడుకున్నాడు.

ఇది విభీషణుడి ఔదార్యానికి తార్కాణంగా నిలిచింది. ఇంకా చెప్పాలంటే, రాజ్యాన్ని వదిలిన రాముని ఔదార్యంతో పోలిస్తే విభీషణుడి ఔదార్యం ఎక్కువనే చెప్పాలి.

తనకు రావలసిన రాజ్యాన్ని కాదన్నాడు విభీషణుడు.

రామ సేవలో రాజ్యాలు తుచ్ఛంగా భావించాడు. యుగ పురుషుడిగా చెరిగిపోని ముద్ర వేసుకున్నాడు. ఔదార్యానికి చక్కని ఉదాహరణగా నిలిచాడు.

రోజుకి రూ. 25/- మాత్రమే Size 1x3 Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2569004

**DMK ITI (p)**
TRADES: Electrician & Fitter Scholorship for Eligible Candidates
Note: అతి తక్కువ ఫీజులకు సీటు ఇవ్వబడును
Sabbavaram, Visakhapatnam (Dt.) 531035
Contract: 83090 08289

APOSS (ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఓపెన్ స్కూల్)
Direct: SSC & Inter (Any group) One Sitting pass Guarantee, DMK Junior College, Sabbavaram, Visakhapatnam (Dt). 531035
Contact: 9441426955, 7396221464

SREE KUSUMA HARANATH COLLEGE OF EDUCTION (D.ED.,)
2017-19 Batch సీట్లు అతి తక్కువ ఫీజులకు ( 1 సం. కలిసొచ్చును )
2017-19 Batch సీట్లు కూడా అతి తక్కువ ఫీజులకు ఇవ్వబడును.
Sabbavaram, Visakhapatnam (Dt). 531035
Contact: 9441426955, 7396221464

**WANTED**
- Personal Assistant
- Cashier
- Photo grapher
- Cum Designer
- Office Assistant
- Marketing Executives

93942 93547

## రూపాయి పతనం ఆందోళన కలిగిస్తోంది

## కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ

వార్త 8లో...

## హెల్త్ రిపోర్ట్

విజయనగరం: జిల్లాలో ఉన్న 68 పి.హెచ్.సి లలో ఇంతవరకు 93 డెంగీ కేసులునమోదు అయ్యాయని డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ కె. విజయలక్ష్మి తెలిపారు. అలాగే ఈ 300 మలేరియా కేసులు నమోదు అయ్యాయని వాటి నివారణకు 45 వైద్యశిబిరాలు పెట్టామని, 6633 ఓపి కేసులు వచ్చాయని వారిలో 429 మంది జ్వరపీడితులను గుర్తించామని తెలిపారు. 91 గ్రామాల్లో జ్వరాలపై విస్తృత ప్రచారం చేస్తున్నామని తెలియజేశారు. 667 గ్రామల్లో యాంటీ లార్వా ఆపరేషన్లు, 28 గ్రామాల్లో ఫాగింగు చేశామన్నారు.

## సైకిల్ ర్యాలీ చేస్తున్న వికలాంగునికి ఆర్థిక సహాయం



విజయనగరం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ఇవ్వాలని, విశాఖ రైల్వేజోన్ ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఇచ్ఛాపురం నుండి అమరవతి వరకు సైకిల్ ర్యాలీ చేస్తున్న శ్రీకాకుళం జిల్లాకు చెందిన వికలాంగుడు నెయ్యల ప్రసాద్ గురువారం మున్సిపల్ కమిషనర్ టి.వేణుగోపాల్‌ను ఆయన చాంబర్‌లో కలిసి సైకిల్‌యాత్ర విశేషాలను తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రసాద్‌ను అభినందిస్త మన్సిపల్ కమిషనర్ టి.వేణుగోపాల్ 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని, ప్రశంసాపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో టౌన్‌ప్లానింగ్ అధికారులు హరిదాసు, శోభన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ ప్రత్యేక రోజునాడు మొక్కలు నాటండి




విజయనగరం : స్థానిక విజ్జిస్టేడియంలో స్కేటటింగ్ గ్రౌండ్‌లో గురువారం సామాజిక వన విభాగం మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టింది. దీనిలో మున్సిపల్ కమీషనర్ వేణుగోపాల్, జిల్లా అటవీ వాఖాధికారి బి.జానకీరావు, టి.రాజ్‌ఏఖర్, (ఫారెస్ట్ రేంజ్ అధికారి)సెక్షన్ అధికారి ఎం.సిహెచ్. గంగరాజు తదితరులు పాల్గొన్నారు. జన్మదిన వేభుకల్లో, పెళ్ళిరోజుల్లో, పరీక్షలు పాసైన రోజు, ఉద్యోగంలో చేరిన రోజు, తల్లిదండ్రుల పెళ్ళిరోజు, షష్టిపూర్తి, స్మారక దినం పండుగరోజుమొక్కలు ఖాళీ స్థఆల్లో కనీసం అయిదు మొక్కలైనా నాటాలని ఈ సందర్భంగా అతిధులు విద్యార్థులను, క్రీడాకారులను కోరారు.

## కవి, రచయిత పి.లక్ష్మణరావును సత్కారం

విజయనగరం : రాష్ట్ర బాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఘంటశాల నృత్యకళాశాలలోరాష్ట్ర స్థాయి కవి సమ్మేళనం సందర్భంగా కవి, రచయిత పి.లక్ష్మణరావును సత్కరించారు. ఇందులో సాంస్కృతిక శాఖ కమీషనర్ డి.విజయభాస్కర్, నిర్వాహకులు జి.వి.పూర్ణచంద్రరావు పి.లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## 18వేల వేతనం ఇవ్వాలని మున్సిపల్ కార్మికుల సమ్మె



నర్సీపట్నం : జిఒ నెంబరు 279 రద్దు చేయాలని, రూ.18వేల వేతనం కోరుతూ రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా నర్సీపట్నంలో మున్సిపల్ కార్మికులు విధులు బహిష్కరించి ఆర్డీవో కార్యాలయం వద్ద టెంట్ వేసి సమ్మెలోకి దిగారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు, మున్సిపల్ యూనియన్ గౌరవ అధ్యక్షులు డి.సత్తిబాబు మాట్లాడుతూ 279 జిఒను వెంటనే రద్దు చేయాలన్నారు. కార్మికులకు రూ.18వేలు వేతనం ఇవ్వాలని సుప్రింకోర్టు చెప్పినా రూ.11వేలు జీతాన్ని ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. అనేక దఫాలు ధర్నాలు, నిరసనలు చేసినా వేతనం పెంచలేదన్నారు. ఈ సమ్మెలో కొపరాల రాజు, బర్రా శ్రీను, కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

# స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చర్యలు ఉపసంహరించాలి

### టిఎంసికి వ్యతిరేకంగా స్టీల్ కార్మికులు చేస్తున్న పోరాటానికి అఖిలపక్ష రాజకీయ పార్టీలు సంఘీభావం గాంధీవిగ్రహం వద్ద నిరసన!



విశాఖపట్నం : టోటల్ మెయింటినెన్స్ కాంట్రాక్టు (టి.ఎం.సి) పద్ధతి పేర విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరించే చర్యలకు కేంద్ర బిజెపి ప్రభుత్వం నుండి అమలు చేయాలని చుస్తుంది. ఈ చర్యలను అఖిలపక్ష రాజకీయ పార్టీలు తీవ్రంగా ఖండిస్తు న్నాయి. స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరించే చర్యలను వెంటనే ఉపసంహరించాలని ఈ రోజు జరిగిన అఖిల పక్ష రాజకీయ పార్టీల ఆద్వర్యంలో గాంధీ విగ్రహం వద్ద నిరసన తేలియజేసాయి. విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ అనేక ఒడిదుడు కులను ఎదుర్కొంటూ ఈరోజు మరల నిఖర లాభాలలోకి వెళుతున్న విషయం మీకు విదితమే. సొంత గనులు లేకపోయినా, విస్తరణ పూర్తయి మేన్‌పవర్ లేక అనేక విభాగాల్లో పూర్తి స్థాయి ఉత్పత్తి సాధించకపోయినా, ఉన్న మేన్‌పవర్ పైనా అధిక పనిభారం పడుతున్నా అనేక క్లిష్ట పరిణామాల నేపథ్యంలోనే ప్లాంట్‌ను ప్రగతి బాట పట్టించడానికి ఉద్యోగులు తీవ్ర కృషి చేస్తున్నరు . ఈ తరునంలో విశాఖ స్టీల్‌ప్లాంట్‌లోని ముఖ్యమైన భాగాలను ప్రైవేటీకరణకు మోడీ ప్రభుత్వం పూనుకుంది. దీనికే టోటల్ మెయింటినెన్స్ కాంట్రాక్టు (టి.ఎం.సి) అని పేరు పెట్టారు. మొదటగా సింటర్ ప్లాంట్‌ను, రామెటీరియల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ (ఆర్ఎంహెచ్‌పి) లలో దీనిని అమలుకు పూనుకున్నారు. ఇప్పటి వరకు ఏడాదికి సింటర్ ప్లాంట్ మెయింటినెన్స్‌కి రు.2.5 కోట్లు కాంట్రాక్ట్‌ర్లకి యాజమాన్యం చెల్లిస్తున్నది. ఇప్పుడు టిఎంసి పేర 15.41 కోట్లు గుజరాత్ వడోదరకు చెందిన ప్రభ కంటిన్యూయస్ యుటిలిటీ సర్వీసెస్ సంస్థకి కోట్లు చెల్లించటానికి ఒప్పందం చేసుకున్నారు. స్టీల్‌రంగంలో ఈ కంపెనీకి ఎటువంటి అనుభవం లేదు. ఈ కంపెనీ వెనుక రిలయన్స్ హస్తంవుందని భావిస్తున్నారు.

భారీ కంపెనీలను కాంట్రాక్టు పేరుతో వి.ఎస్.పిని వారికి హస్తగతం చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం వెంటనే స్థానిక చిన్న కాంట్రాక్టర్లను తొలగిస్తున్నట్లు యాజమాన్యం నిర్ణయించింది. ప్రస్తుతం చిన్న కాంట్రాక్టర్లకు చెల్లిస్తున్న సొమ్ముకు అదనంగా 10 రెట్లు బడా కంపెనీలకు చెల్లించారు.

ఈ రెండు డిపార్ట్ మెంట్లలో పనిచేస్తున్న పర్మినెంట్ కార్మికులకు పని లేకుండా చేస్తారు. ఇది ఒక పెద్ద కుట్ర. అలాగే 5వ బ్యాటరీ నిర్మాణాన్ని కూడా బిల్డ్-ఆపరేట్-ఓన్(బిఒఒ) పేర ప్రైవేట్ వ్యకులకు ఇవ్వాలని ఇటీవల కంపెనీబోర్డు నిర్ణయించింది. గతంలో బిఎఫ్-3ని పూర్తిగా అవుట్‌సోర్సింగ్‌కి ఇచ్చారు. కోకోఒన్‌ను కూడా టిఎంసికి ఇవ్వటానికి ప్రయత్నాలు చేస్తున్నారు. ఇలా కీలక డిపార్ట్ మెంట్లు అన్నింటిని బడాకంపెనీలకు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.

కావున ప్లాంట్ ఆర్థిక పరిస్థితి, భద్రతా ప్రమణాలు, నాణ్యతాపరమైన ఉత్పత్తి, ఉపాధి అవకాశాలు తదితర కారణాల రీత్యా ఈటిఎంసి విధానాన్ని మేం పూర్తిగా వ్యతిరేకిస్తున్నాము. కాదని స్టీల్ యాజమాన్యం మొండిగా టిఎంసి విధానాన్ని అమలు చేయాలని చూస్తే కలగబోయే పారిశ్రామిక అశాంతికి స్టీల్ యాజమాన్యమే పూర్తి బాధ్యత వహించాల్సియుంటుందని తెలియచేయుచున్నాము.

## ఇన్‌చార్జ్ ఎంపిడిఒగా జయమాధవి

రోలుగుంట : రోలుగుంట ఇన్‌చార్జ్ ఎంపిడిఒగా నర్సీపట్నం ఎంపిడిఒ జయమాధవిని నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. మండల ఎంపిడిఒగా విధులు నిర్వహిస్తున్న కె.శచీదేవి ఉన్నత చదువుల నిమిత్తం 55 రోజుల పాటు సెలవు పెట్టారు. దీంతో ఇన్‌చార్జ్ ఎంపిడిఒగా జయమాధవిని నియమించారు. ఎంపిడిఒ శచిదేవీ మరలా నవంబర్ 25న విధుల్లో చేరుతారని కార్యాలయ సిబ్బంది తెలిపారు.

## రోలుగుంట తహశీల్దార్‌గా జాన్సన్

రోలుగుంట : రోలుగుంట తహశీల్దార్‌గా జాన్సన్ నియమితులయ్యారు. ఇక్కడ తహశీల్దార్‌గా పని చేసిన పెంటకోట అప్పలనాయుడు గత నెల 30న పదవీ విరమణ చేయడంతో ఇన్‌చార్జ్ తహశీల్దార్‌గా కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న డిటి సివి.చయనులకు బాధ్యతలు అప్పగించారు. కాగా మూడు రోజుల్లో ప్రభుత్వం పర్మినెంట్ తహశీల్దార్‌ను నియమించింది.

# జగనన్న నవరత్నాలు ప్రతీ ఒక్కరికీ చేరాలి

- రాజన్న రాజ్యం స్థాపన కొరకే ప్రజా జీవితంలోకి అడుగులు వేస్తున్నా
- 'దక్షిణం'లో దూసుకుపోతున్న 'డాక్టర్' పైడి వెంకట రమణమూర్తి



విశాఖ సిటీః జననేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కలల సాధనయైన వైఎస్ఆర్ సీపీ నవరత్నాలను గడపగడపకూ వెళ్లి ప్రతీ ఒక్కరికీ తెలియజేసేలా ప్రచారం నిర్వహించాలని ప్రముఖ వైద్యుడు, కళా ఆసుపత్రి అధినేత, విశాఖ దక్షిణ నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ సమన్వయకర్త డాక్టర్ పైడి వెంకట రమణమూర్తి తెలియజేశారు. రావాలి జగన్.. కావాలి జగన్.. నినాదంతో గడప గడపకూ జగనన్న 'నవరత్నాలు'లో భాగంగా దక్షిణ నియోజకవర్గంలోని 20వ వార్డు అధ్యక్షుడు పీతల వాసు ఆధ్వర్యంలో నిర్వహించారు. దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ పైడి వెంకట రమణమూర్తి ముఖ్య అతిధిగా హాజరై ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. వార్డులోని దండు బజార్, రామ్‌జోగిపేట, అంగటిదిబ్బ ప్రాంతాలలో బూత్ నెం. 195, 185, 186, 187 ప్రాంతాలలో ఈ కార్యక్రమం కొనసాగింది. డాక్టర్ రమణ మూర్తి గడప గడపకూ వెళ్లి జగనన్న ప్రజా సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన నవరత్నాలు పథకాలను విపులంగా వివరిస్తూ ప్రజా దీవెనలు పొందుతున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రమణ మూర్తి మాట్లాడుతూ దక్షిణ నియోజకవర్గం విశాఖలోనే ఎక్కువగా మురికి వాడలున్న ప్రాంతం కావడంతో అభివృద్ధికి నోచుకోలేదు. ఈ ఏరియాలలో ప్రజలకు కనీస వసతులు కల్పించడం లేదంటూ ఆయన పాలనా యంత్రాంగ తీరును విమర్శించారు. ముఖ్యంగా డ్రైనేజీ వ్యవస్థ చాలా దయనీయంగా ఉందని, వీటివలన దోమలు అధికమై పలు అనారోగ్య సమస్యలకు ప్రజలు గురౌతున్నారని స్థానిక మహిళలు తమ గోడును వెళ్ళబుచ్చుకుంటున్నారని రమణమూర్తి వెళ్లబుచ్చారు. ప్రజల కష్టాలు తీర్చి రాజన్న రాజ్యం స్థాపన కొరకే వైద్య వృత్తిని త్యాగం చేస్తూ ప్రజా జీవితంలోకి అడుగులు వేశానని, అందుకే తనను ప్రతీ ఆడపడుచూ దీవించాలని కోరుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి జాన్ వెస్లీ, నగర యువజన విభాగం అద్యక్షుడు కొండా రాజీవ్ గాంధీ, నగర మైనార్టీ సెల్ అద్యక్షుడు షరీఫ్, సిటీ బీసీ సెల్ అద్యక్షుడు రామన్నపాత్రుడు, 20వ వార్డు మహిళా అధ్యక్షురాలు నీలాపు లక్ష్మి, గుత్తల నాగభూషణం, బోని దేవ, కనకల ఈశ్వరరావు, కోరాడ సురేష్, అడపా శివ, బెహరా మహేష్, కాయిత మధు, తమ్మినేని శ్రీనివాస్, ఉమామహేష్, వార్డు ఎస్సీసెల్ అధ్యక్షుడు ఎ, శ్యామ్‌కుమార్, వైఎస్ఆర్ సీపీ నాయకులు, అభిమానులు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.



# గాలి నాణ్యత నిరంతరం గమనించాలి

### ఎం.ఎన్ శాస్త్రి స్మారక ప్రసంగంలో జయంతి రాధాక్రిష్ణ మూర్తి



విశాఖపట్నం : గాలి నాణ్యతను నిరంతరం గమనించాల్సిన అవసరం ఉందని ఏయూ పూర్వవిద్యార్థి, అమెరికాలోని విశిష్ట ఆచార్యుడు జయంతి రాధాక్రిష్ణ మూర్తి అన్నారు. గురువారం సాయంత్రం ఏయూ రసాయన శాస్త్ర సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఆచార్య ఎం.ఎన్ శాస్త్రి స్మారకోపన్యాసంలో ఆయన ఏన్ ఓవర్‌వ్యూ ఆఫ్ కెమికల్ స్పెసిఫికేషన్ ఆఫ్ ఫైన్ పార్టికల్స్ ఇన్‌ద అట్మాస్ఫియర్ అంశంపై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాయు కాలుష్యం కారణంగా ప్రతీ సంవత్సరం 7 మిలియన్ల ప్రజలు మరణించడం జరుగుతోందన్నారు. వీటిలో 91 శాతం ఆసియా, ఆఫ్రికా దేశాలలో మరణాలు సంభవిస్తున్నాయన్నారు. అతిసూక్ష్మ పరిమాణంలో ఉండే కణాలు గాలిద్వారా మన శరీరంలోని ప్రవేశిస్తాయన్నారు. పది మైక్రాన్లు కంటే తక్కువ పరిమాణ ం కలిగిన వాటి వలన అనేక వ్యాధులు, ఒక మైక్రాను కంటే తక్కువ పరిమాణం కలిగిన వాటి వలన కాన్సర్ వచ్చే ప్రమాదం ఉందన్నారు. వాయు కాలుష్యం ఫలితంగా ఆస్మా, ఎలర్జీ, గుండె జబ్బులు, బ్రాంకైటిస్ వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. నాణ్యత ప్రమాణాలను నిరంతరం గమనిస్తూ పెంపుదల చేసుకోవాలన్నారు.

తాను ఉన్నతంగా ఎదగడానికి పాఠశాల నుంచి విశ్వవిద్యాలయం వరకు విద్యాబుద్ధులు అందించిన ఆచార్యులే కారణమన్నారు. ఆచార్య ఎం.ఎన్ శాస్త్రితో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. ఆయన 13 గ్రంధాలను రచించారని, విశిష్ట పరిశోధన పత్రాలు 100పైగా ప్రచురించారన్నారు.

వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు, రిజిస్ట్రార్ ఆచార్య కె.నిరంజన్‌ను అనంతరం వర్సిటీ తరపున జయంతి రాధాక్రిష్ణ మూర్తిని సత్కరించి జ్ఞాపికను బహూకరించారు. కార్యక్రమంలో స్కూల్ ఆఫ్ కెమిస్ట్రీ సంచాలకులు ఆచార్య టి.శివరావు, ఆచార్య శ్యామల, బసవయ్య, సిద్దయ్య, విశ్రాంత ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## మూర్తి స్మారకార్థం విశాఖలో ఎంవివిఎస్ పార్క్ ఏర్పాటు చేయాలి

### కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి



విశాఖపట్నం : గీతం యూనివర్సిటీ వ్యవస్థాపకులు, ఎంఎల్‌సి డా॥ ఎం.వి.వి.ఎస్. మూర్తి అమెరికాలోని అనస్కాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి గురువారం ఉదయం ఆయన నివాసంలోని చిత్రపటానికి పుష్పాలను సమర్పించి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా కృపారాణి మాట్లాడుతూ విలువలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చిన గొప్ప వ్యక్తి డా॥ ఎం.వి.వి.ఎస్.మూర్తి అని అన్నారు. విశాఖ నగరానికి పలు విధాలుగా ఎన్నో సేవలందించి విశాఖ ప్రజలు మన్ననలు పొంది, ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని ఆమె పేర్కొన్నారు. హైదరాబాద్‌లో ఎన్‌టిఆర్ పార్కు తరహాలో మూర్తిస్మార్ధకార్థం విశాఖలో ఎం.వి.వి.ఎస్. పార్కు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని కోరారు. తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ మాట్లాడుతూ మూర్తిగారు తనకు గాడ్‌ఫాదర్‌గా నన్ను ప్రోత్సహించేవారని ఆయన మరణం రాష్ట్రానికి తీరని లోటుగా ఆవేదన వ్యక్తం చేశారు. మూర్తి గారి ఆశయాన్ని వారి ఆలోచనలను ప్రజాసంక్షేమం కోసం కొనసాగిస్తానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి డా॥ కిల్లి రామ్మోహన్‌రావు, తెలుగుశక్తి కార్యదర్శి వి.వంశీబాబు తదితరులు పాల్గొన్నారు.

# నవరత్నాలతో ప్రతి ఇంటికీ లబ్ధి

## వైఎస్ఆర్‌సిపి సమన్వయకర్త యువి రమణమూర్తిరాజు (కన్నబాబు)



అచ్యుతాపురం: జగనన్న ముఖ్యమంత్రి అయితే ప్రతి ఇంటికి నవరత్నాల ద్వారా సంవత్సరానికి లక్ష నుండి 5 లక్షల వరకు లబ్ధి చేకూరుతుందని వైఎస్ఆర్‌సిపి యలమంచిలి నియోజకవర్గ సమన్వయ కర్త యు.వి. రమణ మూర్తి రాజు (కన్నబాబు) అన్నారు. గురువారం మండలంలోని పదపాడు గ్రామంలో రావాలి జగన్ కావాలి జగన్ కార్యక్రమంలో ఆయన ఇంటింటికి వెళ్ళి నవరత్నాల వలన కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా కన్నబాబు మాట్లాడుతూ ఇంటింటికి తిరుగుతుంటే ప్రజలు ఈసారి జగనన్నను ముఖ్యమంత్రిని చేస్తామని చెబుతుండడం తమకు ఉత్సాహాన్ని ఇస్తుందన్నారు. చంద్రబాబు పాలనపై ప్రజలు విసుగుచెందారని రాజన్న రాజ్యం కోసం ఎదురు చూస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ఆర్‌సిపి నాయకులు, మాజీ డిసిసిబి చైర్మన్ యు. సుకుమార్ వర్మ( తేజ) వైఎస్ఆర్‌సిపి జిల్లా యువజన అధ్యక్షులు లాలం రాంబాబు (రాము), మండల అధ్యక్షులు మారిశెట్టి సూర్యనారాయణ, నిర్మలకుమార్, మాజీ ఎంపీపీ చేకూరి శ్రీనువాసరాజు, మండల యువజన అధ్యక్షులు గండిబోయిన వెంకట్, దేశంశెట్టి శంకరరావు, పిన్నంరాజు వాసు, వాసుపల్లి శ్రీనువాసరావు, కోనా బుజ్జి, బలిరెడ్డిశ్రీను అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డెంగ్యూ గోడ పత్రికను ఆవిష్కరించిన డిఎంహెచ్ఓ



కాకినాడ : డెంగ్యూ జ్వరం పై అవగాహన కల్పిస్తూ తూర్పుగోదావరి జిల్లా వైద్యఆరోగ్యశాఖ కార్యాలయంలో నగర పిఎంపి అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లావైద్యాధికారి టిఎస్ఆర్ మూర్తి గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర పిఎంపి అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటువంటి అవగాహన గోడపత్రికలు అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎక్కువగా డెంగ్యూ జ్వరాలు ప్రభలుతున్న చోట ప్రజల్లో ఇటువంటి గోడపత్రికలు ఎంతో అవగాహన తీసుకొస్తున్నారు. ఈ వ్యాధి డెంగ్యూ వైరస్ వలన వస్తుందని ఇది ప్రపంచ వ్యాప్తంగా ఉందని ఆంధ్ర రాష్ట్రంలో ఆగస్ట్, నవంబర్ నెలలో ఎక్కువగా వస్తుందన్నారు. ఈ వ్యాధి 3 దశల్లో ఉంటుందని, మొదటి దశలోనే వ్యాధిని గుర్తించి తగు చర్యలు తీసుకోవడం వల్ల వ్యాధి బారి నుండి కాపాడుకోవచ్చు అన్నారు. పి.ఎం.పి అసోసియేషన్ నగర అధ్యక్షులు ఏడుకొండలు మాట్లాడుతూ పిఎంపి అసోసియేషన్ లో భాగంగా నగర పరిధిలో అంతా ఎనిమిది వందల గోడపత్రికలను ప్రజలకు అవగాహన కల్పిస్తూ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. వ్యాధి రాకముందే డెంగ్యూ జ్వరంకు సంబంధించి కొన్ని మాత్రలు వేసుకోవడం వలన ముందుగానే జాగ్రత్త పడవచ్చు అన్నారు. సామాన్యంగా డెంగ్యూ జ్వరము, డెంగ్యూ హేమరేజిక్ ఫీవర్, డెంగ్యూ షాక్ సిండ్రోం అనే మూడు దశలు వ్యాధి తీవ్రతను తగ్గించు కోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షులు ప్రసాద్, జాయింట్ సెక్రెటరీ శ్రీనివాస్, వీరభద్రరావు, కాజా, మునేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## 27న 'హాస్య' దర్బార్

విశాఖపట్నం: ప్రతిఒక్కరూ పెరుగుతున్న ఒతిడిని అధిగిమించి కాసేపు ఆనందంగా ఉండాలని ఈ నెల 27వ తేదీన హాస్య దర్బార్ పేరుతో నిర్వహిస్తున్న హాస్య వినోదం అందించే కార్యక్రమం ఏర్పాటుచేయడం అభినందనీయనమని లీడర్ రమణమూర్తి అన్నారు. విశాఖ పౌర గ్రంధాలయం హాస్యదర్బర్ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటువంటి హాస్య కార్యక్రమాలలో ఎంతో ఆనంద ఉందని అన్నారు. కోరుకొండ రంగారావు మాట్లాడుతూ 27 సాయంత్రం పౌరగ్రంధాలయంలోని హాస్య దర్బార్ ప్రారంభమౌతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సాయికృప, లక్ష్మీ, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టు కార్మికుల సమ్మె

పెద్దాపురం: జేఎసి పిలుపుమేరకు మునిసిపాలిటీలో పెండింగ్‌లో ఉన్న తమ సమస్యలు పరిష్కారం కోరుతూ మునిసిపల్ శానిటరీ వర్కర్లు సమ్మెబాట పట్టినట్లు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు వర్రి గిరిబాబు, శివకోటి అప్పారావు మాట్లాడుతూ ప్రభుత్వంతో తమ సమస్యల పరిష్కారానికి జరిపిన చర్చలకు ప్రభుత్వం స్పందించకపోవడంతో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సమ్మెబాట పట్టవలసి వచ్చినదని తెలిపారు. ప్రభుత్వం వెంటనే 279 జిఒని రద్దుచేయ్యాలని డిమాండ్‌చేశారు. సమ్మెకు ప్రజా ప్రతినిధులు, ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సత్తిబాబు, శ్రీనివాస్, రమేష్ తదితరలు పాల్గొన్నారు.

# ఎన్‌టిఆర్ కాలనీవాసులకు కాలనీలోనే రేషన్ సరఫరా

పెద్దాపురం: పెద్దాపురం పట్టణ శివారు ప్రాంతంలగల ఎన్టీఆర్ కాలనీ వాసులకు కాలనీలోనే చౌకధరల దుకాణాల ద్వారా రేషన్ సరుకులు సరఫరాచేయనున్నట్లు తహశీల్దార్ బాలసుబ్రమణ్యం తెలిపారు. వీటిని రేషన్ డీలర్లు, ఎంఎస్ఒ సమక్షంలో లబ్ధిదారులకు అందచేస్తారని తెలిపారు. కాలనీ వాసులు పట్టణంలోకి వచ్చి రేషన్ తెచ్చుకోలేకపోతున్నామని ఉపముఖ్యమంత్రికి విన్నవించగా వారి ఆదేశాల మేరకు 4, 5, 6 తేదీలలో మూడురోజులపాటు కాలనీలో గల సామాజిక భవనంలో రేషన్ సరఫరా చేయనున్నట్లు తహశీల్దార్ తెలిపారు.

## ప్రతిభా పురస్కారాలకు ఎంపికైన శ్రీ శారదా విద్యార్థులు




అన్నవరం: తూ.గో.జిల్లా స్థానిన రైల్వే స్టేషన్ రోడ్డు నందు ఉన్న శ్రీ శారదా విద్యాలయం విద్యార్థులకు 2017-2018 వ సంవత్సరం నకు గాను రెండు ప్రతిభా అవార్డులు వచ్చాయి. ఇటీవల 10 వ తరగతి పరీక్షలలో 10/10 సాధించిన యాళ్ళ.నీరజ, దిడ్డి.మాధురి లకు ప్రతిభా అవార్డులతో పాటు రూ.20,000/-నగదు పురస్కారలతో పాటు ట్యాబులు తదుపరి జరిగే కార్యక్రమంలో ప్రభుత్వం వారు అందజేస్తారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిభా అవార్డులు సాధించిన విద్యార్థులను డైరెక్టర్ కృష్ణ వర్మ, కరస్పాండెంట్ మార్నీడి.సత్య అర్జునరావు, ప్రిన్సిపల్ బోనగిరి.శ్రీనివాస్, పిఇటి కోళ్ళ.సురిబాబు మరియు ఉపాద్యాయ బృందం మరియు తల్లిదండ్రులు, గ్రామస్థులు తదితరులు అభినందించారు.

## ప్రతిభా అవార్డులకు ఎంపికైన సత్యసాయి విహర్ విద్యార్థులు

అన్నవరం: తూ.గో.జిల్లా అన్నవరం స్థానిక సత్యసాయి విద్యా విహర్ నుండి 2018 వ సంవత్సరంలో 10 వ తరగతి పరీక్షలో పాఠశాల నుండి హజరైన విద్యార్థులు అందరూ ఉత్తీర్ణత సాదించి నూటికి నూరు శాతం ఫలితాలు సాధించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిభా అవార్డులను ప్రకటించింది. ప్రతిష్టాత్మకమైన ఈ ప్రతిభా అవార్డులు సత్య సాయి విహరుకు నాలుగు దక్కాయి. ప్రతిభా అవార్డులు అందుకొన్న విద్యార్థులు జి.సతీష్, కె.అనూష, డి.అజయ్, జి.నాని వీరిని పాఠశాల యాజమాన్యం, ఉపాద్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

## చిప్పాడ, సిటీ నగర్‌లో జనసేన పార్టీ పర్యటన

భీమునిపట్నంః భీమిలి నియోజకవర్గం చిప్పాడ, సిటీనగర్ లో జనసేన పార్టీ నాయకులు అలీవర్ రాయ్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆప్రాంతంలో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆప్రాంతంలో దివీస్ కాలుష్యం వలన అనారోగ్యంతో బాధపడుతున్నామని వాళ్ళు చెప్పారు. అంతే కాదు అక్కడ మహిళలు త్రాగునీరు లేదని ఉప్పునీరు వస్తుందని వాపోయారు. ఆ ప్రాంత యువకులు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. దాంతో సమస్యలు విన్న అలీవర్ రాయ్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ అధికారంలోకి వస్తే సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు.

# మల్లిఖార్జునా శర్మ మృతికి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

## సబ్బవరం శ్రీలలిత గాయత్రి బ్రాహ్మణ సంఘం



సబ్బవరం: తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ మండలం కణుపూరు గ్రామంలో స్వయం భూ శివాలయంలో పురోహితులుగా మూడు దశాబ్దాలుగా పనిచేస్తున్న ఆయనను ధర్మకర్తలు వేధింపులకు గురిచేసి ఆలయం నుండి వెడలి గొట్టారు. ఈ వేధింపులు భరించలేక మల్లిఖార్జున శర్మ మంగళవారం పురుగులు మందు త్రాగి ఆత్మహత్యచేసుకున్నారని బ్రాహ్మణ సంఘం ఆరోపించింది. శర్మను వేధించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారి కుటుంబాన్ని ఆదుకోవాలని ఎండిటికి వినతిపత్రాన్ని గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో అందచేశారు.

ఈ కార్యక్రమంలో ఎస్. రామకృష్ణ, ఎస్. శ్రీనివాస్, ఎ. సీతారామాంజనేయశాస్త్రి, కె. సత్యనారాయణ, డి. కల్యాణ్, ఎ. నరశింహ మూర్తి, డి. నరిశింహం (బాబ్జి), ఉప్పలసాయి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి టిడిపితోనే సాధ్యం

## స్థానిక ఎమ్మెల్యే బండారు



పరవాడ: గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి ఒక్క తెలుగుదేశం పార్టితోనే సాద్యమని స్థానిక శాసన సభ్యులు బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. గురువారము పి.భోనంగి, కన్నూరు గ్రామాల్లో జరిగీన గ్రామదర్శిని - గ్రామ వికాసం కార్యక్రమాల్లో అయిన ముఖ్యఅతిదిగా పాల్గొన్నారు. పి.బోనంగి పంచాయితీ పరిది వి.ఎల్.ఎన్. పురం గ్రామాల్లో అంగన్‌వాడి భవనం, సి.సి.రోడ్లు, శ్మశానవాటికలో షెడ్లును ఎమ్మెల్యే బండారుచేతులు మీదగా ప్రారంబించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హమీల్లో ప్రకారము దఫదఫాలుగా నేరవేర్చడము జరిగిందని అన్నారు. పేదలుకు పక్కా ఇల్లు, ఫించన్లు, రేషన్ కార్డు, పెళ్ళికానుక వంటి పథకాలును పెట్టిన టిడిపి ప్రభుత్వము అని అన్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో మౌళిక సదుపాయాలు కల్పన కృషిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మాసవరపు అప్పలనాయుడు, జిల్లా ప్రాదేశిక సభ్యులు పైల జగన్నాదరావు, తహశీల్దార్ కె.వి.వి.శివ, ఎంపిడిఒ కరుణకుమారి, ఇఒఅర్ డి హేమసుందర్ , పెందుర్తి నియోజక వర్గ ఇనచార్జి బండారు అప్పలనాయుడు, ఎంపిటిసి గొర్లి శ్రీనువాసురావు, మాజీ ఎంపిపి ఎమ్. నీలబాబు, మండలపార్టి అద్యక్షుడు బొండా సన్నిదేముడు, తాజామాజీ సర్పంచ్లు రాయవరపు పైడితల్లి దేముడు, మడక రాజుల నాయుడు టిడిపి నాయకులు చింతకాయల ముత్యాలు, కదిలింది రామకృష్ణరాజు, వియ్యపు చిన్నా తదితరులు పాల్గొన్నారు.

## చదువుతో పాటు మంచి ప్రవర్తన కలిగివుండాలి

భీమునిపట్నంః స్థానిక ప్రభుత్వ గురుకుల బాలికల పాఠశాల ఆవరణలో అభినందన సభ జరిగింది. ఉపాధ్యాయులు విద్యార్థులకు చదువుతో పాటు, మంచి ప్రవర్తన కలిగి, శతశాతం ఫలితాలు పొందిన విధంగా వారిని తయారు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ గురుకుల పాఠశాలల సొసైటీ కార్యదర్శి నాగభూషణ శర్మ తెలిపారు. క్రిందటి ఏడాది గురుకుల పాఠశాలలో పదవతరగతి 10కి 10 పాయింట్లు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు,అందుకు కారణం అయిన ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు ఎంతో శ్రమించి విద్యార్థిని, విద్యార్థులకు చదువు చెప్పడం జరుగుతోందని . అదే విధంగా విద్యార్థిని, విద్యార్థులు కూడా జాగ్రత్తగా చదువు పట్ల శ్రద్ధ చూపాలని అన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులకు, విద్యార్థులను అభినందించి ప్రశంసాపత్రాలు ఇచ్చారు. ఇప్పటి వరకు పదోతరగతి లో శతశాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలలకు ఇస్తున్న రూ.10వేల ప్రోత్సాహకాలు ఇకపై రూ20వేలకు పెంచుతున్నట్లు చెప్పారు.

## 279 జీవో రద్దు చెయ్యాలని, ఏరియర్సుతో వేతనాలు చెల్లించాలనికోరుతూ

# నగరంలో పారిశుధ్య కార్మికుల భారీ ర్యాలీ- జివిఎంసి వద్ద సభ





విశాఖపట్నం: 279 జీవో రద్దు చెయ్యాలని, అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న మున్సిపల్ కాంట్రాక్టు/అవుట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమానపనికి సమానవేతనాలు చెల్లించాలని, వివక్షత చూపకుండా ఇతర కార్పొరేషన్ల వలే జివిఎంసి పర్మినెంట్ ఉద్యోగులకు 010 పద్దు క్రింద జీతాలు చెల్లించాలని, సిపిఎస్ రద్దు చెయ్యాలని, స్వీపర్సు కాలనీలు నిర్మించాలని కోరుతూ ఈరోజు రైల్వే స్టేషన్ నుండి జివిఎంసి వరకు పారిశుధ్య కార్మికుల భారీ ర్యాలీ జరిగింది. అనంతరం జివిఎంసి గేటు వద్ద జరిగిన బహిరంగ సభకు జి.సుబ్బారావు అధ్యక్షత వహించారు.

ఈ సభలో సిఐటియు నగర ప్రధానకార్యదర్శి ఎం.జగ్గునాయుడు మాట్లాడుతూ పారిశుధ్య కార్మికుల న్యాయమైన పోరాటానికి సిఐటియు తన సంపూర్ణ మద్దతు ఇస్తుందన్నారు. యూనియన్ గౌ॥ అధ్యక్షులు పి.వెంకటరెడ్డి మాట్లాడుతూ ఈ పరిస్థితికి చంద్రబాబుదే బాధ్యత అని అన్నారు. ఎం.ఆనందరావు తనకు పాకెజిల స్వార్థంతోనే సమ్మెకు ద్రోహానికి పూనుకున్నాడనీ ఈ సమ్మె సక్సెస్ ఆనంద్‌కు చెంపపెట్టు వంటిదన్నారు. జి.సుబ్బారావు మాట్లాడుతూ న్యాయం జరిగే వరకు సమ్మె కొనసాగుతుందన్నారు. ఈ ర్యాలీలో నగర సిఐటియు అధ్యక్షులు ఆర్.కె.ఎస్.వి.కుమార్, యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.నాగేశ్వరరావు, నాయుడు, ఎస్.రమణ, యు.రాజు, అప్పారావు, రాము, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పెందుర్తి జోనల్ కమీషనర్ సిహెచ్.సత్యన్నారాయణ దళితులైె ఇద్దరు పారిశుధ్య కార్మికులపై బూతులు తిడుతూ భౌతికదాడి చేయటం హేయమైన చర్యఅని సుమోటోగా అతనిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుపెట్టి తక్షణం సస్పెండ్ చేయాలని జివిఎంసి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (సిఐటియు) కమీషనర్‌ని డిమాండ్ చేస్తున్నది. ఈ ఘటన సభ్యసమాజం తలదించుకు నేటట్టు ఉందనీ, దీనిని అభ్యుదయవాదులు, ప్రజాతంత్రవాదులు ఈ ఘటనను ముక్తకంఠంతో ఖండిచాలని కోరుతున్నాము.

# 'జగన్' అన్నకు తోడుగా 'మళ్ళ' వేంటే మా పయనం

## - పశ్చిమ వైకాపా శ్రేణులు



గాజువాక: ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కరించే దిశగా 'ప్రజాసంకల్పయాత్ర'తో ముందుకు పోతున్న రాష్ట్రప్రతిపక్షనేత, వైకాపా రాష్ట్రఅధ్యక్షులు వైయస్‌జగన్ అన్నకు తోడుగా, పార్టీ విజయానికి పక్కాప్రణాళికతో దూసుకుపోతున్న మాజీ ఎమ్మెల్యే, వైకాపా నగర అధ్యక్షులు డా.మళ్ళ విజయప్రసాద్ వెంటే మా పయనమని, వైకాపా విజయమే అంతిమ లక్ష్యంమని పశ్చిమ వైకాపా శ్రేణులు స్పష్టం చేసారు. గురువారం 47వవార్డులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వైకాపా సీనియర్ నాయకులు ధర్మాల అప్పారావు మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో వైకాపా విజయం సాధించే దిశగా వైకాపా నగర అధ్యక్షులు మళ్ళ విజయప్రసాద్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులందరం కలిసి కట్టుగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇంతవరకు మాలోమాకు వ్యక్తిగతంగా ఎవిరిపై చెడ్డగా లేదని, మళ్ళ ఆదేశాలమేరకే పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఎవరో కొంతమంది గిట్టనివాళ్ళు మాలో మాకు మనస్పర్థలు ఏర్పడినట్లు పుకార్లు పుట్టిస్తున్నట్లు వచ్చిన వార్తలను పూర్తి గా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఎవరికి ఏ పదవి ఇచ్చినా గెలుపుకోసం అందరం కలిసి కట్టుగా కృషిచేస్తామన్నారు. జిల్లా వైకాపా ట్రేడ్‌యూనియన్ కార్యదర్శి రాయపురెడ్డి అనీల్ మాట్లాడుతూ మేమంతా 'మళ్ళా' సైనుకలమని, ఆయన మాటే మాకు వేదవాక్కుఅని అన్నారు. ప్రాణం ఉన్నంతవరకు వైకాపాలోనే కొనసాగుతామని, ఎన్ని అడ్డంకులు వచ్చిన, ఎంతమంది బురద జల్లిన పార్టీ విజయానికి, మళ్ళ విజయానికి పాటుపడతామన్నారు. వైకాపాలో ఎదుగుతున్న తనపై కొంతమంది కావాలనే బురదజల్లే కార్యక్రమాలను చేస్తున్నారని, ఇది ప్రజలు గమనిస్తున్నారని రానున్న కాలంలో వైకాపా విజయం తథ్యంమని రాష్ట్రంలో వైకాపా అధికారంలోనికి రావడం తథ్యంమని, మళ్ళ రాష్ట్ర మంత్రిగా ఎన్నికకావడం ఖాయమని ఆశాభావాన్ని వ్యక్తం చేసారు. తమపై ఇకపై బురదజల్లే కార్యక్రమాలు చేసేవాళ్ళకు తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నేతలు మీసాల పెంటారావు, గేదెలరామునాయుడు, తాతారావు, పుర్రిశ్రీను, జి.నాయుడు, బి.కృష్ణ, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులను మోసం చేస్తున్న బాబు....

## - నిరుద్యోగ భృతి కాదు.. ఎన్నికల భృతి

## - వైసీపీ రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ



విశాఖపట్నం: ముఖ్యమంత్రి యువనేస్త పేరిట రాష్ట్రంలోని యువతనందరిని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మోసం చేస్తున్నారని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ ఆరోపించారు. మద్దిపాలెం పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాలుగున్నరేళు ్లగా రాష్ట్రంలో నిరుద్యోగులను నిండా ముంచేసిన సీఎం చంద్రబాబు సర్కారు ఇప్పుడు ఎన్నికలకు ఆర్నెళ్ల ముందు ఎంపిక చేసుకున్న ప్రైవేట్ శిక్షణ సంస్థల జేబుల నింపి కమీషన్లు కాజేసే ఎత్తుగడ వేసిందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్రంలోని 1.70 కోట్ల కుటుంబాల కు ఉద్యోగం / నిరుద్యోగ భృతి ఇవ్వాల్సి ఉందన్నారు. కాని పలు ధపాలు గా నిరుద్యోగుల సంఖ్యను కుదించి, చివరకు 12 లక్ష ల మందికి పైగా భృతికి అర్హుల ని తేల్చిందన్నారు. కనీసం ఈ ప్రకారమైనా భృతి ఇవ్వకపోగా 4లక్షలమందికి మాత్రమే చెల్లిస్తామంటూ జీవో ఇచ్చిందన్నారు. అయితే ఇందులోనూ సగం మంది మాత్రమే ఇప్పటిదాకా భృతికి అర్హులాంటూ తేృడం దారుణమన్నారు. మరోవైపు నిరుద్యోగులకు ముఖ్యమంత్రి యువనేస్తం కింద నెలకు రూ.వెయ్యి ఇస్తామంటున్న ప్రభుత్వం, వారికి నె%పుణ్యాల పెంపుపై శిక్షణ పేరుతో ప్రైవేట్ సంస్థల కు నెకు రూ.12 వేలు చొప్పున రూ.480 కోట్ల దాకా చెల్లించేందుకు సిద్ధపడటంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయన్నారు. జీవో ప్రకారం భృతి కింద 4 క్షల మంది నిరుద్యోగులకు నెలకు రూ.40 కోట్లు చెల్లించనుండగా వారికి శిక్షణ ఇచ్చే ప్రైవేట్ సంస్థల కు మాత్రం నెలకు రూ.12,000 చొప్పున రూ.480 కోట్లను ప్రభుత్వం చెల్లిస్తోందన్నారు. ఇక్కడే ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన తనయుడు లోకేష్ దోపిడీకి తెరతీసారన్నారు. ఇదిలా ఉండగా ఏకంగా ఈ పథకం ప్రచారానికే సుమారు ఆరు కోట్ల రూపాయలు కు పైగా ఖర్చుచేసారన్నారు. అదేవిధంగా సాంఘిక సంక్షేమ హస్టల్స్‌లో జరిగిన అవినీతికి సంబంధించిన దర్యాప్తు నివేదికను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. కిడారి, సోమ హత్యల వెనుక వైసీపీ హస్తం ఉందని ఎమ్మెల్యే వాసుపల్లితో సహా, ఆ పార్టీ నేతలు వ్యాఖ్యులు చేయడం సరికాదన్నారు. టీడీపీ నేతల ప్రమేయంతోనే ఆ హత్యలు జరిగినట్టు వార్తలు వేలు వడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమం లో అరుకు సమన్వయ కర్త శెట్టి ఫల్గుణ , మాజీ పోలీసు అధికారి ప్రేమ్ బాబు , నాయుకులు కే రామన్న పాత్రుడు, బాకి శ్యాంకుమార రేడ్డి , బర్కత్ ఆలీ, బోని శివరామకృష్ణ, రాజబాబు, సురేషు, తుళ్ళి చంద్ర శేఖరు, మాటూరు చిన్నారావు తదితరులు పాల్గొన్నారు .

# జిల్లాలో 90 శాతం సిసి రోడ్లు పూర్తి చేశాం

## జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్



పాయకరావుపేట : నాలుగు సంవత్సరాలలో విశాఖపట్నం జిల్లాలో గ్రామాలలో సిమెంట్ రోడ్లు వేశామని ఇప్పటికే 90 శాతం రోడ్లు పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. గురువారం పాయకరావుపేట మండలం గుంటపల్లి గ్రామంలో జరిగిన గ్రామదర్శిని కార్యక్రమంలో ఆయన పాయకరావుపేట ఎమ్మెల్యే వంగలపూడి అనితతో కలిసి పాల్గొన్నారు. గ్రామ సభలో మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల పట్ల అవగాహన కలిగించుకొని అర్హులు అందరూ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పథకాల గూర్చి వివరించడం, అమలు తీరును సమీక్షించడం కోసమే గ్రామదర్శిని కార్యక్రమం చేపట్టారన్నారు. చంద్రన్న భీమా, ముఖ్యమంత్రి సహాయనిధి39; పెళ్లి కానుక39; సీఎం యువ నేస్తం పథకాలను గురించి వివరించారు. లబ్ధిదారుల ఎంపిక, నగదు పంపిణీ ఆన్లైన్ ద్వారా పారదర్శకంగా జరుగుతున్నాయన్నారు. ఎవరికి ఎటువంటి సహాయం కావలసిన సంబంధిత అధికారులను కలవాలని, సోమవారం నిర్వహించే మీకోసం కార్యక్రమానికి వచ్చి దరఖాస్తు చేసుకోవచ్చని, 11 0 0 నెంబర్కు ఫోన్చేసి తమ సమస్యలను చెప్పు కోవచ్చని వివరించారు. ఉపాధి హామీ పథకం జిల్లా లో పెద్ద



ఎత్తున చేపట్టడం జరిగిందని లక్ష్యాన్ని మించి సాధించినట్టు చెప్పారు. కోటవురట్ల మండలం లో 140 శాతం లక్ష్యం సాధించామన్నారు. గుంటపల్లి గ్రామానికి స్మశానం అభివృద్ధికి రూ 9 లక్ష లు జోరు చేస్తున్నట్లు ప్రకటించారు. గ్రామాలలో సిసి రోడ్లు, స్మశానాల అభివృద్ధి, పాఠశాలల ప్రహరీలు నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని అవసరమైన వారు దరఖాస్తు చేసుకోవచ్చని వెల్లడించారు. జిల్లాలో 30 వేల మందికి ఇళ్ల నిర్మాణానికి ఇళ్లకు ఎల్ పి సి లు ఇచ్చాము అన్నారు. అయితే కొన్ని గ్రామాలలో స్థలాల సమస్య ఉందని దాన్ని త్వరలోనే పరిష్కరిస్తామని చెప్పారు. పాయకరావుపేట పేట శాసనసభ్యురాలు వంగలపూడిపూడి అనిత మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు మంజూరు చేసినట్లు తెలిపారు. అన్ని గ్రామాలకు రోడ్లు ఇతర అభివృద్ధి పథకాలను మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. యువ నేస్తం కార్యక్రమంలో భృతి మాత్రమే కాకుండా శిక్షణకు ప్రాధాన్యం ఇస్తున్నామని శిక్షణ పొందిన వారందరూ ఉద్యోగాలకు ఎంపిక కావాలన్నారు. లేదా స్వయం ఉపాధి సాధించాలన్నారు. ఆ విధంగా యువ నేస్తం లబ్ధిదారులు త్వరలో ఎవరూ లేకుండా అందరూ అభివృద్ధి చెందాలని అభిలషించారు. బిడ్డ కడుపులో పడినప్పటినుంచి పెరిగి పెద్దవారై మరణించేంత వరకు ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాల ద్వారా ఆదుకుంటున్నట్లు వివరించారు. ఎక్కడా లేనంతగా చంద్రన్న భీమా రాష్ట్రంలో అమలవుతున్న దని చెప్పారు. ఈ సందర్భంగా సాధికార మిత్ర ల సేవలను ఆమె కొనియాడారు.

త్వరలో కాపు సామాజిక వర్గానికి కుట్టు శిక్షణ పథకాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. వివిధ శాఖల అధికారులు ఆయా శాఖల ద్వారా జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను గూర్చి ప్రజలకు వివరించారు. అంతకుముందు జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే గ్రామంలో పర్యటించి జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించారు. నూతనంగా నిర్మించే స్కూల్ భవనాన్ని, అంగన్వాడి కేంద్రాన్ని రోడ్లను డ్రైన్లు పారిశుధ్యాన్ని పరిశీలించారు. గ్రామంలో సమస్యలను అవసరాలను అడిగి తెలుసుకున్నారు.

అనంతరం బాలలకు అన్నప్రాసన, సీమంతాలు కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి పుష్పమణి తాసిల్దార్ శ్రీనివాసరావు ఎంపీడీవో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# 85 ఏళ్ల విశాఖ పోర్టు మూడు రోజుల వేడుకకు ముస్తాబు



విశాఖపట్నం : విశాఖనగరానికి తలమానికంగా వర్ధిల్లుతున్న విశాఖపట్నం పోర్టుట్రస్టు వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు నిర్వహించుకోవడానికి ముస్తాబవుతోందని విశాఖపట్నం పోర్టు ట్రస్టు ఛైర్మన్ ఎం.టి. కృష్ణబాబు తెలిపారు. పోర్టు నిర్మించి 85 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా ఫౌండేషన్‌డే వేడుకలు ఈనెల 6, 7, 8 తేదీల్లో ఘనంగా నిర్వహించడానికి విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. 1933వ సంవత్సరంలో మొట్టమొదటిసారిగా పోర్టు కార్యకలాపాలు ప్రారంభించిందని, రెండు లక్షల టన్నులతో రవాణా ప్రారంభించి రికార్డుస్థాయిలో 1200 కోట్ల టన్నుల టర్నోవర్‌కు చేరుకుందన్నారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేట్ స్కూల్ , కళాశాలల విద్యార్థులకు పోర్టు, హార్బర్ సందర్శనకు అనుమతిస్తామన్నారు. సందర్శనకు వచ్చే విద్యార్థులు ముందుగా పాసులకోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. హార్బర్ వద్ద పార్కింగ్, ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తూ పోర్టు లోపలకి తీసుకెళ్తామన్నారు. రోజుకు వెయ్యి పాసులు మంజూరు చేస్తామన్నారు. పోర్టు కార్యాలయం, అక్కయ్యపాలెం పోర్టు స్టేడియం వద్ద పాసులు మంజూరు చేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందచేస్తామన్నారు. పోర్టులో పనిచేస్తున్న ఉద్యోగుల పిల్లలకు కూడా మెరిట్ ప్రాతిపదికన పదివేల రూపాయలు అందించనున్నట్లు వివరించారు.

# ఏపీలో నలుగురు ఐపీఎస్‌ల బదిలీ

అమరావతి: రాష్ట్రంలో నలుగురు ఐపీఎస్ అధికారులను ఏపీ ప్రభుత్వం బదిలీ చేసింది. విజయవాడ సంయుక్త కమిషనర్‌గా పనిచేస్తున్న క్రాంతి రానా టాటాను అనంతపురం డీఐజీగా బదిలీ చేసింది. అనంతపురం రేంజి డీఐజీ ప్రభాకర్ రావును సీఐడీ డీఐజీగా, కర్నూలు రేంజ్ డీఐజీ శ్రీనివాస్‌ను డీజీపీ కార్యాలయ శాంతి భద్రతల డీఐజీగా, నాగేంద్రకుమార్‌ను కర్నూల్ రేంజ్ డీఐజీగా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

# రోహింగ్యాల తరలింపునకు సుప్రీం ఓకే

దిల్లీ: ఏడుగురు రోహింగ్యా శరణార్థులను తిరిగి వారి మాతృదేశానికి పంపించేందుకు సుప్రీంకోర్టు అంగీకారం తెలిపింది. ఈ మేరకు వీరి తరలింపుపై వేసిన పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. రోహింగ్యాలపై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై తాము ఎలాంటి జోక్యం చేసుకోబోమని కోర్టు స్పష్టం చేసింది. ఈ ఏడుగురు 2012 నుంచి అసోంలో అక్రమంగా నివాసముంటున్నారు. కొన్నాళ్ల పాటు జైలు శిక్ష కూడా అనుభవించిన వీరు ప్రస్తుతం సిల్చార్‌లోని ఓ శిబిరంలో ఉంటున్నారు. వీరి వద్ద ఎలాంటి నివాస గుర్తింపు లేని కారణంగా తిరిగి మయన్మార్ పంపేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

గురువారం ఈ ఏడుగురిని మణిపూర్‌లోని మోరె సరిహద్దు వద్ద సంబంధిత అధికారులకు అప్పగించేందుకు సిద్ధమైంది. అయితే ప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో నిన్న పిటిషన్ దాఖలైంది. అత్యవసర విచారణ కింద ఈ పిటిషన్‌ను న్యాయస్థానం నేడు విచారణ చేపట్టింది. ఈ ఏడుగురు అక్రమ వలసదారులని, విదేశీ చట్టం కింద జైలు శిక్షకు గురైనట్లు కేంద్రం తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. అంతేగాక మయన్మార్ ప్రభుత్వం కూడా వీరిని తమ పౌరులుగా గుర్తించిందని చెప్పారు.

వాదోపవాదాల అనంతరం ఈ రోహింగ్యాలను మయన్మార్ తరలించేందుకు సుప్రీంకోర్టు అంగీకరించింది. ప్రభుత్వ నిర్ణయంలో తాము ఎలాంటి జోక్యం చేసుకోబోమని న్యాయస్థానం ఈ సందర్భంగా స్పష్టం చేసింది.

# ప్రతిష్టాత్మకంగా న్యాయవాదుల క్రీడా పోటీలు

## 12 జిల్లాల నుంచి పాల్గొంటున్న 250 మంది క్రీడాకారులు



కాకినాడ : బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి న్యాయవాదుల క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు కాకినాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొటికలపూడి సత్య శ్రీనివాస రావు వెల్లడించారు. కాకినాడ బార్ అసోసియేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రముఖ దివంగత న్యాయ వాదులు దురుశెట్టి శేషఅప్పారావు, వంకా కృష్ణ బ్రహ్మం స్మారక టోర్నమెంట్ ఈ క్రికెట్ పోటీలను ఈనెల 6వ తేదీ నుండి 9వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 6న ప్రారంభ కార్యక్రమానికి తూర్పు గోదావరి జిల్లా ప్రోటోకాల్ జడ్జి జస్టిస్ సి. ప్రవీణ్ కుమార్, జస్టిస్ ఎం. సీతారామమూర్తి, జస్టిస్ ఎన్.బాలయోగి పాల్గొంటున్నట్లు తెలిపారు. ముగింపు సభకు జస్టిస్ చల్లా కోదండరాం, డి. వి .సోమయాజులు పాల్గొంటారన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని కర్నూలు మినహా మిగతా 12 జిల్లాల నుంచి క్రీడాకారులు పాల్గొంటున్నట్లు తెలిపారు. సుమారు 250 మంది క్రీడాకారులు పాల్గొంటా రన్నారు. ఈ సందర్భంగా కాకినాడ బార్ అసోసియేషన్ క్రికెట్ టీం కెప్టెన్ అక్బర్అజాన్ బృందానికి బార్ కార్యదర్శి సుబ్రహ్మణ్యం టీ షర్టులను బహూకరించారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు భావనారాయణ, స్పోర్ట్స్ సెక్రెటరీ సునీల్ కాంత్ ,రాష్ట్ర టోర్నీ కార్యదర్శి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అందుకే తెదేపాతో పొత్తు పెట్టుకున్నాం : రేవంత్



నారాయణపేట: తెలంగాణకు పట్టిన దయ్యం కేసీఆర్.. ఆ దయ్యాన్ని వదిలించేందుకే కాంగ్రెస్ పార్టీ తెదేపాతో జతకట్టిందని తెలంగాణ కాంగ్రెస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా నారాయణపేట్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో రేవంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్, తెరాస పాలనపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తెదేపాను ఆంధ్రా పార్టీ అని విమర్శించిన కేసీఆర్‌కు ఎమ్మెల్యేగా, మంత్రిగా అవకాశాలు ఇచ్చింది ఆ పార్టీ కాదా? అప్పుడు ఆ పార్టీ ఆంధ్రా పార్టీ కాదా అని ప్రశ్నించారు. తెదేపా తెలంగాణలోనే పుట్టిందని తెలిపారు. కాంగ్రెస్, తెదేపా కలిస్తే తెరాసకు మనుగడ ఉండదనే భయంతోనే మహాకూటమిపై కేసీఆర్ విమర్శలు గుప్పిస్తున్నారన్నారు. ఇంటింటికీ నల్లా, రెండు పడక గదుల ఇళ్లు, దళితులకు మూడెకరాల భూమి తదితర హామీలన్నీ నెరవేరిస్తే కేసీఆర్ ఇంట్లో కూర్చున్నా ప్రజలు బ్రహ్మరథం పట్టేవారన్నారు. ఏ ఒక్క హామీ నెరవేర్చనందుకే కేసీఆర్‌ను గద్దె దించేందుకు తెలంగాణ ప్రజలు సిద్ధమయ్యారన్నారు.

## 78 భారతీయ కంపెనీలపై

# వరల్డ్ బ్యాంక్ నిషేధం



వాషింగ్టన్: మోసాలు, అవినీతికి పాల్పడుతున్న పలు భారతీయ సంస్థలపై ప్రపంచ బ్యాంకు నిషేధం విధించింది. ఆయా కంపెనీలు కార్యకలాపాలు నిర్వహించకుండా ఆదేశాలు జారీ చేసినట్లు ప్రపంచ బ్యాంకు వార్షిక నివేదిక ద్వారా వెల్లడైంది. భారత్‌కు చెందిన ఆలివ్ హెల్త్‌కేర్, జై మోదీ కంపెనీలు అవినీతికి పాల్పడుతున్నట్లు సమాచారం రావడంతో వాటిని నిషేధిస్తున్నట్లు నివేదికలో పేర్కొంది. ప్రపంచ బ్యాంకు నిధులతో ఈ కంపెనీలు బంగ్లాదేశ్‌లో ప్రాజెక్టులు నిర్వహిస్తున్నాయి. ఆలివ్ హెల్త్‌కేర్‌పై పదేళ్ల ఆర్నెల్ల పాటు.. జై మోదీపై ఏడేళ్ల ఆరు నెలల పాటు నిషేధం విధించినట్లు తెలిపింది.

మొత్తం 78 భారతీయ కంపెనీలపై ప్రపంచ బ్యాంకు నిషేధం విధించింది. భారత్‌కు చెందిన ఏంజెలిక్ ఇంటర్నేషనల్ లిమిటెడ్‌పై నాలుగేళ్ల ఆరు నెలలు నిషేధం విధించింది. ఈ కంపెనీ ప్రపంచ బ్యాంకు నిధులతో ఇథియోపియా, నేపాల్‌లో ప్రాజెక్టులు నిర్వహిస్తోంది. ఇక అవినీతికి పాల్పడుతున్నందుకు గాను ఫ్యామిలీ కేర్‌పై నాలుగేళ్లు నిషేధం విధించగా.. ఈ కంపెనీ అర్జెంటీనా, బంగ్లాదేశ్‌లో ప్రాజెక్టులను నిర్వహిస్తోంది. భారత్‌లో ప్రాజెక్టులు నిర్వహిస్తున్న మధుకాన్ ప్రాజెక్టు లిమిటెడ్‌పై రెండేళ్లు, ఆర్‌కేడీ కన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్‌పై ఏడాది ఆరు నెలల పాటు నిషేధం విధించినట్లు ప్రపంచ బ్యాంకు నివేదిక వెల్లడించింది.

వీటితో పాటు తత్వే గ్లోబల్ ఎన్విరాన్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్, ఎస్ఎంఈసీ(ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, మాక్లోడ్స్ ఫార్మాసిటికల్స్ లిమిటెడ్‌పై ఏడాది కంటే తక్కువ కాలం నిషేధం విధించారు. ఈ 78 కంపెనీలే కాకుండా మరో ఐదు కంపెనీలపై ప్రపంచ బ్యాంకు ఆంక్షలతో కూడిన నిబంధనలు విధించింది. ప్రపంచ బ్యాంకు నిధులతో ప్రాజెక్టులు నిర్వహించేందుకు అర్హులే కానీ, వాళ్లు బ్యాంకు విధించిన నిబంధనల ప్రకారం నడుచుకోవాల్సి ఉంటుంది.

# క్రమశిక్షణ తప్పితే శిక్షలు తప్పవు

ౢ కొత్తపల్లి : కొత్తపల్లి మండలంలో గురువారం ఉదయం నుండి జిల్లా పౌర సరఫరాల అధికారులు రేషన్ షాపులు స్కూళ్లు అంగన్వాడీ కేంద్రాలపై అకస్మిక తనిఖీలు నిర్వహించారు తనిఖీల్లో భాగంగా కొత్తపల్లి మండలంలో రేషన్ షాపులపై తనిఖీలు చేయగా ఉప్పాడ గ్రామానికి చెందిన నంబరు ఏడు మూలపేట గ్రామానికి చెందిన ఇరవై ఆరు ఇరవై ఏడు నలభై ఏడు రేషన్ షాపులపై తనిఖీలు నిర్వహించారు ఉప్పాడ గ్రామానికి చెందిన షాప్ నెంబర్ ఏడు అవకతవకలున్నాయని తెలియపరిచారు ఇరవై కేజీ బియ్యానికి గాను పదిహేడు పేజీలు ఏడు వందల గ్రాములు అనగా రెండు కేజీల రెండొందల గ్రాములు తక్కువగా ఇస్తున్నారని ఐదొందల గ్రాములు పంచదారకు గాను నాలు గొందలు గ్రాములు మాత్రమే పంపిణీ చేస్తు న్నారని వంద గ్రామం తక్కువగా ఇస్తున్నట్లు గుర్తించి దీనిపై చర్యలు తీసుకుంటామని తెలియపరిచారు మధ్యాహ్న భోజన పథకంలో మూలపేటలోని జిల్లా పరిషత్ హై స్కూల్ నందు మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి అక్కడ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు విద్యార్థులు సంతృప్తికరంగా ఉన్నట్లు అంగన్వాడి కేంద్రాలపై తనిఖీ చేయగా ఉప్పాడ గ్రామంలో అంగన్వాడి కేంద్రంఅకస్మిక తనిఖీలు నిర్వహిం చారు ఈ తనిఖీల్లో అంగన్వాడి టీచర్లకు సక్రమంగా అన్ని అందించాలని చెప్పారు ఇక్కడ ఇటువంటి అవకతవకలు జరగలేదని చెప్పారు అవినీతికి పాల్పడితే హెచ్చరింపులకు ఉండవని శిక్షలే ఉంటాయని తెలియపరిచారు ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి పి ప్రసాదరావు సహాయ సరఫరాల అధికారి పీతల సురేష్ కుమార్ మరియు కొత్తపల్లి మండల సివిల్ సప్లై అధికారి ఏ తాతారావు పాల్గొన్నారు

# భారీ స్కోరు దిశగా టీమిండియా

## ● పృథ్వీషా రికార్డుల శతకం ● కోహ్లీ, పుజారా అర్ధశతకాలు ● ఆట ముగిసే సరికి భారత్ 364/4





రాజ్‌కోట్: వెస్టిండీస్‌తో జరుగుతున్న తొలి టెస్టులో టీమిండియా భారీ స్కోరు దిశగా పయనిస్తోంది. గురువారం తొలి రోజు ఆట ముగిసే సమయానికి టీమిండియా నాలుగు వికెట్లు కోల్పోయి 364 పరుగులు చేసింది. ఆట ముగిసే సమయానికి కోహ్లి (72 బ్యాటింగ్), రిషబ్ పంత్ (17 బ్యాటింగ్)లు క్రీజ్‌లో ఉన్నారు. టాస్ గెలిచిన టీమిండియా ముందుగా బ్యాటింగ్ తీసుకుంది. దాంతో టీమిండియా బ్యాటింగ్‌ను కేఎల్ రాహుల్, పృథ్వీ షాలు ప్రారంభించారు. అయితే తొలి ఓవర్‌లోనే కేఎల్ రాహుల్ డకౌట్‌గా పెవిలియన్ చేరి తీవ్రంగా నిరాశపరిచాడు. ఆ తరుణంలో పృథ్వీ షాతో జత కలిసిన చతేశ్వర పుజారా ఇన్నింగ్స్‌ను ముందుకు తీసుకెళ్లాడు. ఒకవైపు పుజారా తన సహజసిద్ధమైన ఆట తీరుతో నెమ్మదిగా బ్యాటింగ్ చేయగా, పృథ్వీ షా మాత్రం బ్యాట్ ఝుళిపించాడు. ఈ క్రమంలో 55 బంతుల్లో 7 ఫోర్ల సాయంతో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్న షా.. ఆపై అదే జోరును కొనసాగించి సెంచరీ పూర్తి చేసుకున్నాడు. 99 బంతుల్లో 15 ఫోర్లతో శతకం పూర్తి చేసుకున్నాడు. ఫలితంగా పలు రికార్డులను పృథ్వీ షా నమోదు చేశాడు. భారత్ తరుపున ఆడుతున్న తొలి మ్యాచ్‌లోనే సెంచరీ సాధించిన పిన్నవయస్కుడిగా షా రికార్డు నెలకొల్పాడమే కాకుండా, మరొకవైపు పిన్న వయసులోనే తొలి టెస్టు సెంచరీ సాధించిన రెండో భారత ఆటగాడిగా గుర్తింపు పొందాడు. మరొకవైపు పుజారా సైతం హాఫ్ సెంచరీ సాధించాడు. ఈ జోడి 206 పరుగుల రెండో వికెట్ భాగస్వామ్యాన్ని సాధించిన తర్వాత పుజారా(86; 130 బంతుల్లో 14 ఫోర్లు) ఔటయ్యాడు. ఆపై కాసేపటికి షా(134; 154 బంతుల్లో 19 ఫోర్లు) కూడా ఔట్ కావడంతో భారత జట్టు 232 పరుగుల వద్ద మూడో వికెట్‌ను నష్టపోయింది.

### మెరిసిన రహానే-కోహ్లి జోడి

పృథ్వీ షా ఔటైన తర్వాత క్రీజ్‌లోకి వచ్చిన అజింక్యా రహానే కుదురుగా బ్యాటింగ్ చేశాడు. కెప్టెన్ కోహ్లితో కలిసి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దాడు. ఈ క్రమంలోనే కోహ్లి హాఫ్ సెంచరీ సాధించాడు. 101 బంతుల్లో 2 ఫోర్లతో అర్థ శతకాన్ని పూర్తి చేసుకున్నాడు. కోహ్లితో కలిసి 105 పరుగుల భాగస్వామ్యాన్ని జత చేసిన తర్వాత రహానే(41; 92 బంతుల్లో 5 ఫోర్లు) నాల్గో వికెట్‌గా పెవిలియన్ చేరాడు. రోస్టన్ ఛేజ్ బౌలింగ్‌లో రహానే కీపర్‌కు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. తన ఔట్‌పై డీఆర్ఎస్‌కు వెళ్లినప్పటికీ రహానేకు నిరాశే ఎదురైంది.

### తొలి మ్యాచ్‌లోనే రికార్డు సృష్టించిన పృథ్వీ షా

రెండు టెస్టుల సిరీస్‌లో భాగంగా విండీస్‌తో సౌరాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ స్టేడియంలో జరుగుతున్న మొదటి టెస్టులో భారత ఓపెనర్ పృథ్వీ షా హాఫ్ సెంచరీతో ఆకట్టుకున్నాడు. తన అరంగేట్ర మ్యాచ్‌లోనే హాఫ్ సెంచరీ చేసి అబ్బురపరిచాడు. సీనియర్ల గైర్హజరుతో రాహుల్‌తో కలిసి ఓపెనర్‌గా బరిలోకి దిగిన షా మొదటి నుంచీ దూకుడుగా ఆడాడు. రాహుల్ వికెట్ కోల్పోయినా పుజారాతో కలిసి మరో వికెట్ పడకుండా ఆడుతున్నాడు. ఈ క్రమంలోనే 56 బంతుల్లోనే ఏడు ఫోర్లతో కెరీర్‌లో మొదటి హాఫ్ సెంచరీని పూర్తి చేసుకున్నాడు.

## వరుణ్ గ్రూప్‌లో మరో కలికి తురాయి

# తాజ్ గేట్ వే

### సిటీ ఆఫ్ డెస్టినీ విశాఖకు వరుణ్ గ్రూప్ మరిన్ని సేవలు

### వరుణ్ గ్రూప్ చైర్మన్ ప్రభు కిషోర్




విశాఖ సిటీ : దేశంలోనే అతిపెద్దదైన ఆటోమొబైల్ డీలర్ గ్రూప్‌గా వరుణ్ గ్రూప్ పేరుపొందింది. ఏటా 1,40,000 వాహనాల సేల్స్, 12 లక్షలకు పైగా వాహనాలు సర్వీస్ చేస్తూ గత 26 ఏళ్లగా వరుణ్ మోటార్స్ వినియోగదార్ల అభిమానాన్ని చూరగొంది.

ఈ కార్యక్రమంలో వరుణ్ గ్రూప్ చైర్మన్ ప్రభుకిశోర్ మాట్లాడుతూ దేశంలో తమ సంస్థ గ్రూపు సేవలను విస్తరించేందుకు మొట్ట మొదటిగా వరుణ్ హాస్పిటాలిటీ తన మొదటి హోటల్‌ను వైజాగ్ బీచ్ రోడ్‌లో 2011లో ప్రారంభించింది. తదనంతరం 2018లో భీమిలి రిసార్ట్‌తో పురోగమించింది. నవంబర్ 2018లో నోవాటెల్ విజయవాడ వరుణ్ ప్రారంభానికి సిద్ధంగా ఉంది. ఇపుడు తాజాగా వరుణ్ హాస్పిటాలిటీ ప్రైవేట్ లిమిటెడ్, విశాఖపట్నం బీచ్‌రోడ్‌లోని తాజ్ గేట్‌వే వైజాగ్‌ను ఓరియంటల్ హోటల్స్ లిమిటెడ్ నుండి కొనుగోలు చేసింది. 29 సెప్టెంబర్ 2018నుండి తాజ్ గేట్‌వే పూర్తిగా వరుణ్ గ్రూప్‌లో భాగమయ్యింది. వరుణ్ గ్రూప్‌లో నోవాటెల్ విశాఖపట్నం వరుణ్ బీచ్, వరుణ్ బీచ్ భీమిలి రిసార్ట్ ఇప్పటికే ఉండగా అతి త్వరలో నోవాటెల్ విజయవాడ నుండి ప్రారంభం కానున్న విషయం తెలిసిందే. వరుణ్ హాస్పిటాలిటీలో చేరిన తాజ్ గేట్‌వేను శరవేగంగా మరింత అభివృద్ధి గావించి వినియోగదారుల సౌకర్యార్థం మరింత ముందుకు నడిపించగమని వరుణ్ గ్రూప్ యాజమాన్యం తెలిపింది.

దీంతో విశాఖను అత్యంత రమణీయంగా తీర్చి దిద్ది టూరిస్ట్‌ల గమ్యస్థానంగా ఉంచేందుకు వరుణ్ గ్రూప్ యాజమాన్యం దృఢనిశ్చయంతో ఉన్నట్లు యాజమాన్యం తెలిపింది. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ వరుణ్ దేవ్, డైరెక్టర్ వల్లీ, తాజ్‌గేట్‌వే జనరల్ మేనేజర్ కిశోర్ భూషలి, వరుణ్ గ్రూప్ సి.ఓ.ఓ. మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు శ్రీవారి ఆర్జిత సేవా టిక్కెట్ల విడుదల

తిరుమల: వచ్చే జనవరిలో జరిగే తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి వారి ఆర్జిత సేవల్లో పాల్గొనేందుకు తితిదే శుక్రవారం ఆన్‌లైన్‌లో టిక్కెట్లు విడుదల చేయనుంది. సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళ పాదపద్మారాధన, నిజపాద దర్శనం టిక్కెట్లను జారీ చేస్తుంది. గురువారం ఉదయం 10 నుంచి 4 రోజులపాటు నమోదు చేసుకోవచ్చు. అనంతరం ఎలక్ట్రానిక్ లాటరీ విధానంలో భక్తులను ఎంపిక చేస్తారు.

ఎంపికైన వారు ఆన్‌లైన్‌లో నగదు చెల్లించాలి. కల్యాణోత్సవం, డోలోత్సవం, ఆర్జిత బ్రహ్మోత్సవం, వసంతోత్సవం, సహస్రదీపాలంకరణ సేవా టిక్కెట్లు సాధారణ విధానంలో వెంటనే తితిదే వెబ్‌సైట్ నుంచి నమోదు చేసుకోవచ్చు.

డయల్ తితిదే ఈవో కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉదయం ఈవో అనిల్‌కుమార్ సింఘాల్ భక్తుల సందేహాలను నివృత్తి చేస్తారు.

భక్తులు 0877- 2263261 ఫోన్ నెంబరు ద్వారా ఈవోతో మాట్లాడవచ్చు.

# డెల్‌నెట్ ఆధ్వర్యంలో నాక్‌లిన్ -2018 జాతీయ సదస్సు




సాగర్‌నగర్ : దక్షిణాసియాలోని 8 దేశాలతో పాటు భారత్‌లోని 6300 గ్రంథాలయాలతో అనుబంధం గల డవలపింగ్ లైబ్రరీ నెట్‌వర్క్ (డెల్‌నెట్) ఆధ్వర్యంలో స్థానిక సాయిప్రియ రిసార్ట్స్‌లో 21వ జాతీయ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ నెట్‌వర్కింగ్ (నాక్‌లిన్-2018) సమావేశాలు గురువారం తేది 4-10-2018న ప్రారంభంఅయ్యాయి. ముడు రోజుల పాటు జరిగిన ఈ సమావేశాలను డెల్‌నెట్ డైరక్టర్ డాక్టర్ హెచ్.కె.కౌల్ ముఖ్య అతిథిగా హాజరయి ప్రారంభించారు. దేశంలోని విశ్వవిద్యాలయాలు, ఇతర విద్యా సంస్థలకు అవసరమైన సమాచారాన్ని అందించడంలో డెల్‌నెట్ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. సమాచార సాంకేతిక రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా గ్రంథాలయాల నిర్వహణ ఉండాలని సూచించారు.సదస్సుకు దేశంలోని వివిధ విశ్వవిద్యాలయాల నుంచి గ్రంథాలయ నిపుణులు, పరిశోధకులు హజరయ్యారు. పరిశోధనలలో గ్రంథ చౌర్యం వల్ల కలిగే పరిణామాలు, సైబర్ దాడుల నుంచి సమాచారాన్ని రక్షించుకోవడం,కాఫీరైట్ హక్కులు వంటి అంశాలపై మూడు రోజుల సదస్సులో చర్చించనున్నట్లు నిర్వాహక కార్యదర్శి డాక్టర్ నాగరత్నమణి తెలిపారు.

గీతం విశ్వవిద్యాలయం వేదికగా జరగాల్సిన ఈ జాతీయ సమావేశాలను గీతం అధ్యక్షుడు స్వర్గీయ ఎమ్.వి.వి.ఎస్.మూర్తి సంతాప దినాల కారణంగా సాయిప్రియ రిసోర్ట్స్‌కు మార్పుచేశారు.

సమావేశాల ప్రారంభంలో ఆహ్వానితులు డాక్టర్ ఎమ్.వి.వి.ఎస్.మూర్తి మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ నివాళులర్పించారు.

# రూపాయి పతనం ఆందోళన కలిగిస్తోంది

### కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ



ఢిల్లీ: దేశీయ కరెన్సీ రూపాయి విలువ క్షీణత కొనసాగుతోంది. తాజాగా గురువారం రూపాయి విలువ మరింత పడిపోయింది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 33 పైసల నష్టంతో 73.67గా కొనసాగుతోంది. రూపాయి బలహీనత, ముడి చమురు ధరలు పెరగడం దేశీయ మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఈ పరిణామాలపై కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ స్పందించారు. రూపాయి పతనం ఆందోళన కలిగిస్తోందని, దీనిపై ఎవ్వరూ ఇంతవరకు స్పందించకపోవడం కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణికి అద్దం పడుతోందని తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈ మేరకు ఆయన ట్వీట్ల దాడికి దిగారు. బ్రేకింగ్ రూపాయి విలువ 73.67 వద్ద కొనసాగుతోంది. ఇది బ్రేకింగ్ న్యూస్ కాదు. బ్రోకెన్ న్యూస్ అని ట్వీట్ చేశారు. మరో ట్వీట్‌లో రూపాయి పతనం స్పందించాల్సిన వారు, ప్రజలకు సమాధానం చెప్పాల్సిన వారు పత్తా లేకుండా పోయారు. ప్రస్తుతం వారంతా రైతులపై ప్రతాపం చూపే పనిలో బిజీగా ఉన్నారు. పతనంపై ఎవ్వరూ మాట్లాడకపోవడం కేంద్రం నిర్లక్ష్యానికి నిదర్శనం అంటూ ట్వీట్ చేశారు.

LOANS / లోన్స్
HAPPY HOMES
We arrange Business Loans
Mortgage Loans
Home Loans, Personal Loans
and Pvt. Loans... Etc.,
94902 33750

# విద్యాప్రదాత ఎంవివిఎస్ మూర్తికి ఘన నివాళి



కీర్తిశేషులు ఎంవివిఎస్ మూర్తి చిత్రపటం వద్ద శ్రద్ధాంజలి ఘటిస్తున్న ఎంపీ హరిబాబు, బిజెపి నగర అధ్యక్షుడు నాగేంద్ర తదితరులు



కీర్తిశేషులు ఎంవివిఎస్ మూర్తి ఇంటికి చేరుకుని వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన బిజెపి సీనియర్ నాయకులు పి.వి. చలపతిరావు తదితరులు



కీర్తిశేషులు ఎంవివిఎస్ మూర్తి కుటుంబ సభ్యులను పరామర్శించిన విశాఖ ట్రాఫిక్ ఏసీపీ కింజరాపు ప్రభాకర్



కీర్తిశేషులు ఎంవివిఎస్ మూర్తి చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటిస్తున్న వరుణ్ గ్రూప్ చైర్మన్ ప్రభు కిషోర్, యం.డి. వరుణ్‌దేవ్ తదితరులు




VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com